Reg. No. 1118. 315742 వెలి పత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Friday, 18-6-43 No. 66

భారతీయుల స్వాతంత్ర్య నిరోధము

బ్రిటను ఇండియాలకు హానికలుగజేయుచున్నది

బ్రిటిష్ లేబరుపార్టీ తీర్మానాలు

లండను, జూను 17:—

బ్రిటిషు లేబరు పార్టీసభలో భారతదేశము విషయమై నేడు ప్రతిపాదింపబడిన తీర్మానముల చిక్కు ఈ క్రింద నొసంగ బడినది:—

భారతదేశమునందలి మెజారిటీ సంఘముల నిజమైన ప్రతినిధిసంస్థలతో వెంటనే రాయబారములు ప్రారంభించుటకు పార్టీ కార్యవర్గమువారును, పార్లమెంటరీ లేబర్ పార్టీవారును సాధ్యమైన ప్రయత్నము లన్నియు చేయవలెనని సభవారు కోరుచున్నారు. జాతి, వర్గ, మత, తరగని వివక్షణలు లేకుండ నందరికి స్వయంనిర్ణయాధికారమొసంగు ప్రాతిపదికపై భారతదేశ సమస్త ప్రజాప్రతినిధిప్రభుత్వమాత్రముల కనుగుణముగా పరిష్కార మగునని సభవారి అభిప్రాయము.

భారతనాయకులతో రాజీ

రెండవతీర్మాన మిట్లున్నది:—భారతీయులు విదేశీయపరిపాలనకు లోబడియుండుటవల్ల బ్రిటను భారతదేశములకు రెంటికిని కలుగనున్న సభవారు నమ్ముచున్నారు. భారతదేశప్రజలు స్వతంత్రులుగా, నిర్నిరోధముగా నిర్ణయము గావించినప్పుడే, ఘనీభవనము రూపుమాపుటకు జరుగుచున్న ఈ ప్రపంచమహాసంగ్రామములో భారతదేశముయొక్క సంపూర్ణసహకారము లభ్యమగును. కాంగ్రెసుజాతీయకులను, ఇతర పార్టీల నాయకులను కలిసి మాట్లాడు నవకాశమును నిరాకరించుచు బ్రిటిషుప్రభుత్వము వారు గైకొన్న చర్యను సభవారు తీవ్రముగా ఖండించుచున్నారు. శ్వేతపత్రమును సభవారు నిరసించుచున్నారు. కాంగ్రెసు నాయకులు శ్వేతపత్రమునకు ప్రత్యుత్తర మొసంగు నవకాశము లేకుండచేయుట చాలా ఆక్షేపణీయము. భారతదేశనాయకులతో రాజీపడు రెంత అవసరమో మన ప్రభుత్వము వారు గ్రహింపవలెను. భారతదేశ స్వాతంత్ర్యము నంగీకరించు ప్రాతిపదికమీదను, భారత ప్రధాని యాజమాన్యమున అన్నిపార్టీల వారితో కూడిన తాత్కాలిక జాతీయప్రభుత్వమేర్పరుచు ప్రాతిపదికమీదను భారత జాతీయనాయకులతో రాయబారములు ప్రారంభింపవలెనని సభవారు కోరుచున్నారు."

రెండవ తీర్మానమును పార్లమెంటుసభ్యుడు సారెన్సన్ గారు ప్రతిపాదింపనున్నారు. వారిని నేను కలిసికొని మాటలాడగా తీర్మానము అత్యధిక సంఖ్యాకులచే నామోదింపబడగలదని వారు చెప్పిరి.

పార్టి కార్యవర్గమునకు గాని, పార్లమెంటరీపార్టికిగాని రాజకీయులలో నిజమైన ప్రాబల్యము లేదని యిదివరలో సభవారు గావించిన నిర్ణయములవల్ల స్పష్టమయ్యెను. కనుక, ఇండియావిషయమై సభవారు తాము చేసిన తీర్మానము చేసినను పైట్రోలియం శాఖ ఢిల్లీ అధికారుల సామ్రాజ్యతత్వమును మారు నవకాశము కనబడదు. (ప్ర. వి.)

100 సంవత్సరాల యుద్ధానికి జపాను సన్నాహములు

అమెరికా సంయుక్తరాష్ట్రములను జయించుటకు జపానుసంకల్పం

ఇండియానాపోలిస్, జూను 17:—

ఇదివరలో జపానులో అమెరికనురాయబారిగా పనిచేసియుండిన జోసెఫ్ గ్రూగారు నేడు అమెరికాలోని పత్రికాప్రతినిధులతో ఇట్లు చెప్పిరి:—

"జపానులోని సైనికాధికారులు అమెరికా సంయుక్తరాష్ట్రములను కూడా జయించవలసిన ఆవశ్యకత కలదనియు అవసరమైతే 100 సంవత్సరాల వరకైనను యుద్ధము సాగించుటకు తగిన ధోరణిలో జపానువారు తమ సంగ్రామ కార్యక్రమమును నిర్ణయించుచున్నారు. తగిన వ్యవధి కొసంగినయెడల, ఆక్రమించిన రాజ్యాలను జపాను కట్టుదిట్టము చేసికొనుచుండును. తన సాధనసామగ్రి సంపత్తిని వృద్ధిచేసికొనుచుండును. ఈ విధంగా అమెరికా సంయుక్తరాష్ట్రములనుకూడా మింగివేయగలదు. ఇంగ్లండును రష్యానుకూడా మింగివేయగలదు.

జర్మనీని నిరాయుధమొనర్చుట

లండను, జూను 17:—

జర్మనీని సంపూర్ణంగా నిరాయుధము గావించినగాని, అధికారవ్యామోహంతో కూడినజాతీయతత్వమును నిర్మూలించినగాని ప్రపంచంలో స్థిరమైనశాంతి యేర్పడదను సవరణ నేడు బ్రిటిషు లేబర్ పార్టీసభలో నత్యధిక సంఖ్యాకులచే నామోదింపబడెను. కార్డులద్వారా వోట్లు గైకొనబడెను. సవరణకు అనుకూలముగా 18 లక్షలవోట్లు, ప్రతికూలంగా 7 లక్షల 20 వోట్లు వచ్చెను.

యుద్ధానంతర పునర్నిర్మాణము

బ్రిటిషు లేబరుపార్టీవారి యుద్ధానంతర పునర్నిర్మాణసూచనలు కార్యరూపము దాల్చుచున్నవనియు, ఈ సూచనలను నిర్ణయించుచున్న ఉపసంఘమువారు కొంత పని చేసినవనియు, ఇంకా కొన్ని ముఖ్యవిషయములను వారు విచారింపవలసియున్నదనియు కార్యవర్గమువారిపక్షమున పార్లమెంటు సభ్యుడైన పిస్వెల్ గారు చెప్పిరి. సివిల్ విమానశాఖపై యెన్నడును లాభములు పొందరాదనియు, యుద్ధమునకు పూర్వము జరిగినట్లు, నౌకానిర్మాణశాఖను నిర్లక్ష్యము చేయరాదనియు ఆయన చెప్పెను. నౌకలకు సంబంధించిన విషయములలో అవసరమయినచో యితర దేశముల సహాయము గైకొనవలెనని ఆయన చెప్పెను.

దేశములో రవాణా సౌకర్యములు బాగుగా నుండవలసినచో, రైల్వేలు నౌకలను మున్నగు యానసాధనములన్నియు ప్రభుత్వము వారి క్రిందనుండవలెనని రైల్వేపనివారి నేడనలో యూనియను ప్రతినిధి చెప్పెను.

కార్యవర్గ పక్షమున బ్రాంబో లోలుబాస్కీ గారు ప్రసంగించుచు, రాబోవు సంవత్సరం సభలో సాంఘిక పునర్నిర్మాణమునకై సమగ్రమగు సూచనలు నివేదింపబడునని చెప్పెను.

యూదులకు సహాయము

యూదులకు తోడ్పడు విషయంగూడ సభవారు చర్చించిరి. యూదులు పడుచున్న కష్టములను నివారించుటకు తగిన సహాయమంతయు చేయవలెనని సభవారు ఏకగ్రీవంగా తీర్మానించిరి.

ఇది చాలా చిక్కు సమస్య ఉత్తరాఫ్రికాలో గడించిన అనుభవంవల్ల నా ఇక్కడి మెజుసవతో చెలగాలి. దిగటం జయప్రదంగా దిగినా వ్యూహాలు తొంతరకు సరిగా సాగినా శత్రువు కోటలుకొండా శత్రుసేనల భేదించుటం కష్టతరం. ఇల్లాంటి గడ్డుసమస్యలన్నీ పరికించి మిత్రసేనలు చాలా దూరదృష్టితో, ఇవన్నీ గుర్తించి పనిచేయగలవు.

ఫ్రాన్సులోకి మిత్రసేనల మార్గం

ఆల్జీరియాగుండా ఫ్రాన్సులోకి ఫ్రెంచిసేనలు పోయి విమోచన తెస్తాయని ఆల్జీరియా గవర్నరు జనరల్ కౌట్రూసేనాని నిన్న చెప్పాడు.

ఫ్రెంచిప్రజల సంసిద్ధత

బోలోపాళుండంపై దండయాత్రకు రోజులు దగ్గరపడుచున్నయ్. మిత్రసేనలకు వచ్చిన సమయము సహాయం చెయ్యటానికి ఫ్రెంచిప్రజలు సిద్ధపడుతున్నారని ఆల్జీర్సు రేడియో మిలటరీవ్యాఖ్యాత చెప్పాడు.

ఫ్రెంచి స్వాతంత్ర్యకమిటీ

గాలి జిరో వివాదాల పరిష్కారము

లండను, జూను 18:—

నిన్న జీరోసేనానియును గాలీసేనానియును సమావేశమై మాట్లాడి సంతృప్తికరంగా, ఉభయపక్షములకూ ఏర్పడిన రాజకీయ విషమావస్థ తొలగిపోయినది.

ఫ్రెంచి జాతీయ స్వాతంత్ర్య కమిటీవారు సమష్టి బాధ్యతతో ఫ్రెంచి రాజ్యభాగములను ఏకీభవించి పరిపాలించవలెనో తీర్మానించి నిర్ణయించిరి.

డీగాల్-జీరో సమావేశం

లండను, జూను 18:—

డీగాల్-జీరో నిన్న సమావేశమయ్యారు. నిన్న జరిగిన ఫ్రెంచికమిటీ సమావేశానికి డీగాల్ అధ్యక్షత వహించాడు. సమాధానానికి రావటానికి ఒక స్కీము తయారుచేశారని ఒక ప్రకటన వెలువడింది.

లండను, జూను 17:—

ఫ్రెంచి సేనలు కమిటీ నేడుదయం 11 గంటల 30 నిముషాలకు సమావేశమైనది. కమిటీ మెంబర్లలో ఒకరుమాత్రము రాలేదు. ప్రచురణశాఖా కార్యదర్శియగు బాసెటు గారు అమెరికానుంచి ఇంకా అల్జీర్సుకు రాలేదు. అందువల్ల వారుమాత్రం హాజరు కాలేదు.

జెనరలు జిరోగారు అభ్యర్థన వహించిరి

ఫ్రెంచిసైన్యములో చేయవలసిన మార్పులను సంస్కరణములను గూర్చి యీ కమిటీ చర్చించెను. ఈ కమిటీ పరిష్కరింపవలసిన వ్యవహారములన్నియు యీ కమిటీ సమావేశంలో చర్చింపబడును.

గాలీసేనాని పట్టుదల

ఆల్జీర్సు, జూను 16:—

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.

నిన్నటినుండి గాలీసేనాని జిరోసేనానికి ఒక ఉత్తరమువ్రాసెను. ఆ ఉత్తరములో యీ క్రిందకిలిగా కోరెను.

13 నుండి మెంబర్లుగల కమిటీ సమావేశమువలెను. 7 గురు మెంబర్లుగల కమిటీలోనుంచి విడిపోయి ఈపెద్ద కమిటీలో ఉండుటకు నేను సమ్మతించెదను. ఎందువలనగా 7 గురు మెంబర్లతో కల్పింపబడిన మొదటి కమిటీ సరిగా వ్యవహరించుటలేదు. 13 మెంబర్లుగల ఈ కమిటీ అయినను సరియైన ప్రభుత్వ కార్యవర్గంగా వ్యవహరించునే ఆశతో ఈ పెద్దకమిటీలో చేరుచున్నాను.

ఈ ఉత్తరమునకు జిరోసేనాని జవాబు వ్రాయలేదు. గత 36 గంటలలోను ఉభయపక్షములన్నూ అనేక కార్యసాధనలోపాయములను ప్రత్యుపాయములను సూచించిరి.

జిరోపక్షమువారు వాదించునది ఏమనగా వివాదవిషయముల నన్నింటిని పరిష్కరించుటకు వేర్వేరు సబుకమిటీలను ఏర్పాటు చేయుటకు వలెను. ఆ సబుకమిటీల నిర్ణయములను 13 మంది సభ్యులుగల పెద్దకమిటీలో ఆమోదింపజేయవలెను. పెద్దకమిటీలో ఒక్కపక్షమువారే అధిక సంఖ్యాకులవోట్లు ఉండగలవు. ఈ వోట్ల బలిమితో ఆ పెద్దకమిటీవారే వ్యవహారపరిష్కారములను చెయుటకు తీర్మానించిరి.

గాలీసేనాని పట్టుదల ఆల్జీర్సు, జూను 16:—

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.

నిన్నటినుండి గాలీసేనాని జిరోసేనానికి ఒక ఉత్తరమువ్రాసెను. ఆ ఉత్తరములో యీ క్రిందకిలిగా కోరెను.

13 మంది మెంబర్లుగల కమిటీ సమావేశమువలెను. 7 గురు మెంబర్లుగల కమిటీలోనుంచి విడిపోయి ఈపెద్ద కమిటీలో ఉండుటకు నేను సమ్మతించెదను. ఎందువలనగా 7 గురు మెంబర్లతో కల్పింపబడిన మొదటి కమిటీ సరిగా వ్యవహరించుటలేదు. 13 మెంబర్లుగల ఈ కమిటీ అయినను సరియైన ప్రభుత్వ కార్యవర్గంగా వ్యవహరించునే ఆశతో ఈ పెద్దకమిటీలో చేరుచున్నాను.

ఈ ఉత్తరమునకు జిరోసేనాని జవాబు వ్రాయలేదు. గత 36 గంటలలోను ఉభయపక్షములన్నూ అనేక కార్యసాధనోపాయములను ప్రత్యుపాయములను సూచించిరి.

జిరోపక్షమువారు వాదించునది ఏమనగా వివాదవిషయముల నన్నింటిని పరిష్కరించుటకు వేర్వేరు సబుకమిటీలను ఏర్పాటు చేయుటకు వలెను. ఆ సబుకమిటీల నిర్ణయములను 13 మంది సభ్యులుగల పెద్దకమిటీలో ఆమోదింపజేయవలెను. పెద్దకమిటీలో ఒక్కపక్షమువారే అధిక సంఖ్యాకులవోట్లు ఉండగలవు. ఈ వోట్ల బలిమితో ఆ పెద్దకమిటీవారే వ్యవహారపరిష్కారములను చెయుటకు తీర్మానించిరి.

చైనా యుద్ధం:

హూనాన్ పరగణా తిరిగి చైనాసేనల వశమైనది

చాంగ్షావద్ద విమాన యుద్ధం

చుంకింగు, జూను 17:—

ఒక చైనా సైనికాధికారి ఇట్లుచెప్పెను. హూనాన్ పరగణా పశ్చిమభాగంలో ఇరువైపుల జపానువారు యాంగ్సీ నదీతీర దండయాత్రను సాగించి ఆక్రమించిన ప్రాంతము వంతును తిరిగి చైనాసేనలు ఆక్రమించుకొన్నవి.

కియాంగ్సీ పరగణా పశ్చిమభాగంలోని చాంగ్షావద్ద బుధవారం మధ్యాహ్నం అమెరికను విమానాలకు జపాను విమానాలకు పోరాటం జరిగెను. 6 జపాను విమానాలు పడగొట్టబడెను. మరొక 4 జపాను విమానములు కూడా పడగొట్టబడి యుండును.

40 వేల జపానుసేన నష్టం

గత మండలంలోగంజలలోహూనాన్ పేరాష్ట్రాలలో జరిగిన యుద్ధంలో జపాను సేన 40 వేలు నష్టపోయి ఉంటుందని జనరల్ స్టిల్వెల్ తలిరాన్నుంచి వచ్చిన ప్రకటన చెబుతోంది.

10 లక్షల టన్నుల జాతాదళం హెచ్చింపు

వాషింగ్టను, జూను 18:—

10 లక్షల టన్నుల వరకు అమెరికా నౌకా నిర్మాణాభివృద్ధికి నౌకలను ఒక బిల్లు పై అధ్యక్షుడు రూజ్వెల్టు నిన్న రాత్రి సంతకం పెట్టాడు.

ఐరోపా దండయాత్రలో ఉండే కష్టనిష్ఠురాలు

సమగ్ర కార్యక్రమం ఏర్పరచుకొనే మిత్రమండలి ప్రారంభించును

లండను, జూను 17:—

"మన్యధరా సముద్రమునలో మిత్రశాఖలకు దళ తిరిగి మళ్లీ మంచి రోజులు వచ్చాయి. బ్రిటను ఆధిపత్యము తిరిగి తల ఎత్తింది. ఇందుకు విమానబలం గూడా తోడై మిత్రబలం ఇనుమడించింది. బ్రిటిషు మిత్రవిమానాలు మధ్యధరాలోని శత్రు ప్రాకార దీవులపై కొలువు సాగించినవి". అని మేజరు జనరల్ సర్ కార్లెసు గ్వినుగారు చెబుతున్నారు.

ఒక అంశ మాత్రమే!

అనేకమైన మిత్రవ్యూహములో మధ్యధరావ్యూహము ఒక అంశ మాత్రమే అని మనము మరువరాదు! త్వరలోనే ఇక్కడిమూర్యం కొనుంచి నర్పిలు ఉపన్యాసము వ్యక్తము చేసెదను. ఇటలీ గుమ్మందగ్గరమిత్రశాఖలబలం సిద్ధంగా ఉంటే, ఎక్కడ దెబ్బ తీస్తుందో బాగా ఎంతేగు. మిత్రవ్యూహము శత్రువు పుడు అవగాహనగా రాదు. మంగు వ్యూహము ఆంతా కూడా కష్టమైంది. ఇందుకు గుంచి నాకు సందేహం అవసరం. జపాను దూరప్రాచ్యంలో దూసుకు పోవటానికి మిత్రరాజ్యాలు ఇక్కడి సాధనసంపదబలానికి పాస్తీయశక్తులంతరం ఉంది. అక్కడో జపానుకు అన్నివిధాల అనుకూల పరిస్థితులు వెలగాని ఉన్నవి ఇక్కడో ఆధునిక పద్ధతులపై సర్వరకాల సంసిద్ధమై అర్మ్యాంత ప్రహార యుతమైన శత్రు పాంతంపై అడుగుపెట్టాలి.

కష్టనిష్ఠురాలు

ఆసియిక యుద్ధగతియందు బలుగ పన్నాలైతే సాధ్యపడవచ్చు, పరిమితమైన లక్ష్యంపై చిన్న వ్యూహాలు సఫలమగునని తొట్టి సంవత్సరాల క్రితం అనుకుంటే అనధికారంగా ఉంటే కేవలప్ప పాలుపడ్డమైన దండయాత్ర జయప్రదం కావదని అంతా అంగీకరించవలసిందే, బాధ్యతత్వమే విజయానికిష్టము పరమసోపానం. విమానాలు, నౌకాశ్రయాలు అనుకూలంగా పనిచేసే యుద్ధవిమానాలు పరిశోధనాయుధాలు ఇంటచే తృప్తిలో ఇవన్నీ పని చెయ్యాలి సాధనంతో లేగించి అల్లా కృషిచేసినపుడే శత్రువు ఎంత ముమ్మరంగా పోరినా దండెత్తి నవాడిది పైచెయ్యి కావచ్చు.

అప్పుడే పండగ కాదు!

భయంగా, శత్రుప్రాంతంపై ఆక్రమణ పెట్టడంతోనే పని అయిపోయినట్లుకాదు. సాహసంతో, ధైర్యంతో శత్రురక్షణ పంక్తిని తాకి, దూసుకుపోవాలి. అక్కడినుంచి బలంగా విస్తరించుకోవాలి. తగినన్ని విమానాశ్రయాల్ని, నౌకాశ్రయాల్ని వశం చేసుకోవాలి. అంటనే పెద్దసేనను ఉసిగొల్పి శత్రురక్షణపంక్తుల భేదించుకుంటూ ముందుకు పోవాలి. ఇందుకు అంగబలం చాలా అవసరం. మనవిమానాలు సేనలు మెరుపులా పనిచేసి శత్రువును కలవరపరచి ముందూ, వెనుకా తోచకుండా చెయ్యవచ్చు. ఇందుకు మనకు పెంటపెంటనే అన్నిరకాల సప్లయిలు యెట్టి అటంకం లేక అందుతూ ఉండాలి.

అక్షబల సమీక్ష

మనం యెన్ని విమానదాడులు సుందుజరిపినా శత్రువు తిరుగగొట్టి కృతనిశ్చయంతో పట్టుటలగా పోరాడటం ఖాయం అనుకోవాలి. దూరంనుంచీ, దగ్గరనుంచీ గూడా సైనిక పంక్తులను మనవైకి తరుమవచ్చు. ఇదు ప్రదంగా అంతులేని సాయుధశక్తిబాల్ని, యోధులను వేగంగా ఉపయోగించవచ్చు.

ఈ విషయంలో చెరకటికన్న రక్షణ సేవలకు ఆనుకూల్యం ఇప్పుడు హెచ్చుగా ఉండి. మిత్రవిమానబలం శత్రు ఉపగ్రహాన్ని ఎక్కడికక్కడ లెంబిపేస్తుంది. అయితే ఒక్క విమానబలమే శత్రు మోకాళ్లదగ్గర అరికట్టలేదని అనుభవంవలన తెలసివచ్చింది.

జాగ్రత అవసరం

మిత్రసేనలు దిగినా, మూడు రోజుల దాకా పెద్దయుద్ధాలు జరగవని జర్మనులు అనుకోవడంలో పొరపాటు లేకపోవచ్చు. శత్రుప్రాంతాన దిగటంలో నష్టాలు హెచ్చైనవి దాసివల్ల ఏర్పడే క్లిష్టపరిస్థితులు అపరిమితంగా ఉండు ఉపయోగించే నౌకలు పరిమితంగా ఉండాలి. రేవు ప్రాంతాల దిగటంలో జాగ్రత్త అవసరం. సేనల వ్యాప్తరించుటంలోనూ, సప్లయిల అందజెయ్యుటంలోనూ చాకచక్యం చూపాలి.

ఫ్రెంచి స్వాతంత్ర్యకమిటీ

గాలి జిరో వివాదాల పరిష్కారము

లండను, జూను 18:—

నిన్న జీరోసేనానియును గాలీసేనానియును సమావేశమై మాట్లాడి సంతృప్తికరంగా, ఉభయపక్షములకూ ఏర్పడిన రాజకీయ విషమావస్థ తొలగిపోయినది.

ఫ్రెంచి జాతీయ స్వాతంత్ర్య కమిటీవారు సమష్టి బాధ్యతతో ఫ్రెంచి రాజ్యభాగములను ఏకీభవించి పరిపాలించవలెనో తీర్మానించి నిర్ణయించిరి.

డీగాల్-జీరో సమావేశం

లండను, జూను 18:—

డీగాల్-జీరో నిన్న సమావేశమయ్యారు. నిన్న జరిగిన ఫ్రెంచికమిటీ సమావేశానికి డీగాల్ అధ్యక్షత వహించాడు. సమాధానానికి రావటానికి ఒక స్కీము తయారుచేశారని ఒక ప్రకటన వెలువడింది.

లండను, జూను 17:—

ఫ్రెంచి సేనలు కమిటీ నేడుదయం 11 గంటల 30 నిముషాలకు సమావేశమైనది. కమిటీ మెంబర్లలో ఒకరుమాత్రము రాలేదు. ప్రచురణశాఖా కార్యదర్శియగు బాసెటు గారు అమెరికానుంచి ఇంకా అల్జీర్సుకు రాలేదు. అందువల్ల వారుమాత్రం హాజరు కాలేదు.

జెనరలు జిరోగారు అభ్యర్థన వహించిరి

ఫ్రెంచిసైన్యములో చేయవలసిన మార్పులను సంస్కరణములను గూర్చి యీ కమిటీ చర్చించెను. ఈ కమిటీ పరిష్కరింపవలసిన వ్యవహారములన్నియు యీ కమిటీ సమావేశంలో చర్చింపబడును.

గాలీసేనాని పట్టుదల

ఆల్జీర్సు, జూను 16:—

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.

నిన్నటినుండి గాలీసేనాని జిరోసేనానికి ఒక ఉత్తరమువ్రాసెను. ఆ ఉత్తరములో యీ క్రిందకిలిగా కోరెను.

13 మంది మెంబర్లుగల కమిటీ సమావేశమువలెను. 7 గురు మెంబర్లుగల కమిటీలోనుంచి విడిపోయి ఈపెద్ద కమిటీలో ఉండుటకు నేను సమ్మతించెదను. ఎందువలనగా 7 గురు మెంబర్లతో కల్పింపబడిన మొదటి కమిటీ సరిగా వ్యవహరించుటలేదు. 13 మెంబర్లుగల ఈ కమిటీ అయినను సరియైన ప్రభుత్వ కార్యవర్గంగా వ్యవహరించునే ఆశతో ఈ పెద్దకమిటీలో చేరుచున్నాను.

ఈ ఉత్తరమునకు జిరోసేనాని జవాబు వ్రాయలేదు. గత 36 గంటలలోను ఉభయపక్షములన్నూ అనేక కార్యసాధనోపాయములను ప్రత్యుపాయములను సూచించిరి.

జిరోపక్షమువారు వాదించునది ఏమనగా వివాదవిషయముల నన్నింటిని పరిష్కరించుటకు వేర్వేరు సబుకమిటీలను ఏర్పాటు చేయుటకు వలెను. ఆ సబుకమిటీల నిర్ణయములను 13 మంది సభ్యులుగల పెద్దకమిటీలో ఆమోదింపజేయవలెను. పెద్దకమిటీలో ఒక్కపక్షమువారే అధిక సంఖ్యాకులవోట్లు ఉండగలవు. ఈ వోట్ల బలిమితో ఆ పెద్దకమిటీవారే వ్యవహారపరిష్కారములను చెయుటకు తీర్మానించిరి.

నిర్మాణమునకు సిద్ధముగా నున్న
శ్రీ రాజరాజేశ్వరి పిక్చర్సు వారి
మహోజ్వల చిత్రములు
పాదుకా పట్టాభిషేకము
(తెలుగులో)
తులసీ — జలంధర
(తమిళంలో)
ఆంధ్ర, తమిళ దేశములందు ప్రఖ్యాతిగన్న తారాగణ మందులో పాల్గొంటుంది.
జెమినీ స్టూడియోలో చిత్రనిర్మాణము
జెమినీ పిక్చర్సు సర్క్యూట్ వారి విడుదల

అమృతాంజనం
కండరముల నిండుదనంతో ఉత్సాహవంతమైన అనురాగ జీవనానికి,
అయుర్వేదౌషధము మదరాసు
జీవామృతము

అంట్లు, విత్తనములు

ఫ్లోనెస్, జూలైమాసములలో వేయ వానికి పూలు మరియు కూరగాయల విత్తనములు 80 రకములు - రు 4/8/- తే. ఇ. వేయు. మరియులో సీడ్ కంపెనీ, లంకాశారు, మద్రాసు.

HINDU COLLEGE,
MASULIPATAM.
Re-opens on 24th June, 1943
B. A.
Group I—Mathematics,
Group V—Economics (Main).
History (Subsidiary).
INTERMEDIATE
Offers wide variety of optionals under Part III-Mathematics, Physics, Chemistry, Botany, Biology Accountancy, Banking, Economic Geography, Indian History, British History and Logic.
Experienced staff—Individual attention under our Tutorial system—Splendid facilities for games—Good results year after year—Numerous First classes and distinctions—Hostel accommodation available.
Admissions to Classes I & III from June 21st onwards.
K. SIVARAMAKRISHNA RAO,
Principal.

నోటీసు

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో
O. S. 330/1928 E. P. 314/1942
వాది:—నిట్టల రాజేశ్వరరావు.
6 ప్రతివాది:—పురం పీరభద్రమ్మ సా॥ బందరు.

ఈ నెంబరు వాది యీ డిక్రీని హైకోర్టులో అపీలు జరుపుచున్నాడు. పదవ అమలులో వెలువుపరచుట ప్రకటన కోటీసు.

ఈ నెంబరు 6 వ ప్రతివాది అయిన పురం పీరభద్రమ్మ తనకువున్న అపీలు పెండింగులో వారికి 23-6-43 తేదీ పగలు 11 గంటలకు హాజరై మనవి చేసికొనవలెను.

పెద్దాపురం } నెట్టిమి సూర్యారావు,
11-6-43 } వాది అడ్వకేటు.

ప్రకటన

బి. యస్. పిక్చర్సు-కర్నూలు

పై కంపెనీ తరఫున, జనరల్ మేనేజరు, కవి, శిల్పకళా నిధి, డైరెక్టర్ అని తెలుపుకొనుచూ, వ్యవహరించుచున్న, శ్రీ కే. వి. పానకాలరావుగారితో నాకు యేలాటి సంబంధము లేదు. వారు ఇంతవరకూ చేసిన బాకీలు, ఫిలిం విషయమై చేసిన యేర్పాట్లు అన్నిటికి, వారే బాధ్యులు గాని నాకు గాని, పైకంపెనీకి గాని యేలాటి సంబంధము లేదు. వారితో ఇంతవరకూ జరుపుచుండిన వ్యవహారములకు వారే బాధ్యులు గాని, పైకంపెనీ గాని, నేను గాని బాధ్యులము కామని ఇందుమూలముగా తెలుపనగుయునది.

B. S. Mohammad Ismail,
Proprietor 16-6-43.

కావలెను

కృష్ణాజిల్లాలో, గ్రామ సెక్యూరిటీలు స్కీముక్రింద ఒక ప్రచారక ఇన స్పెక్టరు కావలెను. (జీతము రూ. 150/-లు మరియు ఎఫ్. టి. ఎ. రూ 50/-లు).

2. దీనికు యోగ్యులుగలవారికి ప్రాముఖ్యత యివ్వబడును.

i. కృష్ణాజిల్లా, బాధ్యులకు - లేక అక్కడ స్థిరనివాస మేర్పరచుకొన్నవారికి.

ii. యం. టి. ఎ. లేక మిలిటరి లేదా - మిలిటరి క్లెయిమింగుతో వ్యాయామవిద్యాకళాశాల డిప్లమా పొందినవారికి.

iii. మద్రాసు లేక ఆంధ్రా విశ్వవిద్యాలయముల గ్రాడ్యుయేటు గాని దానికి సమానమగు యితర విశ్వవిద్యాలయముల డిగ్రీ బడినవారు గాని.

3. ఇదివరలోనే ఉద్యోగములో నున్నవారు దరఖాస్తుదారుడు, తమకు భాయంగా నియోగించుటకు అధికారము గల సదరు ఉద్యోగిద్వారా, తమ దరఖాస్తును పంపుకొనవలెను.

4 దరఖాస్తుదారులు జూలై 5 వ తేదీన ఉదయం గం. 11 లకు చిలకలపూడిలో ఇవ్వబడియున్న, తమ స్వంత ఖర్చులపైన హాజరగుటకు తయారై యుండవలెను.

దరఖాస్తులు ఈ దినము చూచుకొనిన వారికి 24-6-43 తేదీన గాని లేక ముందుగా గాని చేరవలెను.

రావుబహదూర్ డి. సుబ్బాంతి, ఎం. ఎ.
కృష్ణా, జిల్లాకలెక్టరు, చిలకలపూడి.

తావలెను

స్వాతంత్ర్యమైన మిల్లర్లు, గోడౌన్లు బాగా కలవు ప్రతిష్ఠగలదు, బస్తీలోను పీజంట్లు తావలెను. ఏజన్సీమరగులకు వ్రాయుకొనుడు.
The Federal (India) Cig. Mfg. Co.,
(A P M) Lahore. F.2(2-85)

గంటలపంచాంగం

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ
1943 సం॥ జూన్ 19 శనివారం
శ॥ కృ-ప్ర ఉ 10-16 పూపా తె 4-34 వర్జ్యం మ 3-6 ల 4-36 కు.
బ॥ ద్వితీయ జూన్ 20 ఆదివారం
అ॥ ద్వ ఉ 7-56 తదియ తె 5-29 ఉ సు రా 2-55 వర్జ్యం ఉ 12-1 ల 1-30 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ పూర్ణిమ
శుక్రవారము

శోచనీయము

ఈనెల 6-వ తేది బెజవాడలో జరిగిన ఆంధ్రమహాసభ కార్యవర్గ సభలో రాయలసీమ మోమనివారణ నిధిని సమాశూర్చనలే నని ఒక తీర్మానం - ఆమోదించబడింది. ఈ నిధిని నేకరించగలందులకై శ్రీ బి. వెంకటపతిరాజు, బెజవాడ రామచంద్రారెడ్డి, చల్లపల్లి రాజా, పైడా వెంకటనారాయణప్రభృతులు అనేకమందికి సభ్యులతోనూ, మహాసభాధ్యక్షులు సర్ విజయాగారే అధ్యక్షులుగానూ ఒకప్రధానసంఘం ఎన్నుకోబడింది. అధ్యక్షులు సర్ విజయాగారి సభకు హాజరు గాలేక తమ ప్రతినిధి ద్వారా పైనిధికి వెయ్యిరూపాయలను విరాళంగా పంపించినట్టు కూడా ప్రకటించబడ్డది.

ఈ సభాతీర్మానాలనుగురించి 6 వ తేది మా సంపాదకీయంలో ఇట్లా వ్రాసివున్నాము. "సభలకూ, చర్చలకూ, తీర్మానాలకూ కాలు గడిచిపోయింది. ఇప్పుడు కావలసింది కార్యనిర్వహణం. ప్రస్తుత మోమ పరిస్థితుల్లో బాధితులకు సహాయ మెంత త్వరగా లభిస్తే దాని విలువ అంత హెచ్చు. రోజులు గడచిన కొద్దీ ప్రజల కష్టనిష్ఠురాలు మరింత అతిశయించక తప్పవు. కాబట్టి వెంటనే కార్యోన్ముఖులు కావాలి." రాయలసీమలో కాటకపరిస్థితు లేర్పడి దాదాపు నాలుగుమాసాలు కావచ్చింది. ఇంతకాలంబట్టి ఆంధ్రమహాసభవారిందుకుగాను చేసిన పని చిన్నమెత్తెయినా లేదు. చివరకు బెజవాడసభలో నైనా ఈ తీర్మానం ఆమోదించబడినందుకూ, సంఘం ఏర్పరచబడినందుకూ కొంత సంతోషిస్తూ, ఇకనైనా సభవారు కార్యరూపత్వం కనుపరచవలసిందని పైవిధంగా హెచ్చరించాము. మోమ నివారణ సంఘంవారి కార్యక్రమం ప్రకటించబడుతుందని ఇప్పటి నరకు ఏరోజు కారోజు ఎదురు చూస్తూనే వున్నాము. కాని, ఆంధ్రమహాసభ తరఫున రాయలసీమమోమనివారణ సంఘాన్ని ఏర్పరిచేందుకుగానే విశాఖపురిలో కార్యవర్గసభను సమావేశపరచవలసిందిగా అధ్యక్షులు కార్యదర్శిని కోరినట్లు విన్నా, మొన్న మరొక వార్త ప్రకటించబడ్డది. దానికి తోడు ప్రధానకార్యదర్శి శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు విశాఖపట్నంలో 17-వ తేది జరగవలసి వుండే కార్యవర్గసభ అధ్యక్షుని కోరికపైని 20-వ తేదికి వాయిదా వేయబడినదనీ, ఆ సభకు సభ్యులు యావత్మంది హాజరు కావలసిందనీ నేటి పత్రికలో ప్రకటిస్తున్నారు. 17-వ తేది సభ జరుగుతుందన్న సమాచారం ఇదివరకు ప్రకటన కాలేదు. 17 నుంచి 20 కి మార్చిన విషయం మాత్రం 18 తేది పత్రికల్లో ప్రచురించబడుతున్నది. మోమనివారణ విషయంలో ఆంధ్రమహాసభవారనుసరిస్తున్న పద్ధతులు 'ఇల్లు తగలబడుతుంటే నీళ్లకై బావి తవ్వుతున్నాడు' అన్నట్టుంది. 6 వ తేది బెజవాడలో సభజరిగి, సభాకార్యక్రమం ప్రకటించబడిన తరువాత—17 తేది గాని, 20 తేదిగాని—అసలింతలో మరొక సమావేశం జరపవలసిన అవసరం ఎందుచేత కలిగింది? 6 వ తేది బెజవాడసభలో జరిగిన తీర్మానాల గతేమైంది? ఆ సభకు కోరమే లేదనీ, అందుచేత ఆ సమావేశం సక్రమమైంది కాదనీ శ్రీ పండ్రంగి కేశవరావుగారు ప్రకటించిన విషయం రూఢేనా? అట్లాగయితే, అధ్యక్షు లా విషయం బయట పెట్టకపోవటానికి కారణం ఏమిటి? ప్రధాన కార్యదర్శినీ, అధ్యక్షుని తరఫున వారి ప్రతినిధినీ సభకు హాజరైనారుగదా వారుగాని తదితరులుగాని సభలో కోరంలేకపోవటాన్ని గురించి యోచించనే లేదా? పోనీ, శ్రీ కేశవరావుగారి ఆక్షేపణ ప్రకటించబడిన మీమ్మట పైనా నా డాసభా నిర్వహణకు బాధ్యత వహించినవా రెవ్వరుగానీ జోనని గాని, కాదని గాని చెప్పకుండా, 20-వ తేది విశాఖపట్నంలో తీరిగి సభ జరుగుతుందనటంలో అర్థం?

జూలైనెల మొదటివారంలో రాయలసీమలోనే ఏజేని కేంద్రస్థానములో కార్యవర్గాన్ని సమావేశపరిచి, రాయలసీమ కరువు విచారణ సంఘమువారి నివేదికను పై సభలో నివేదించవలెనని బెజవాడ సభవారు తీర్మానించి, ఇందుకుగాను రు 150 లు కూడా మంజూరుచేశారు. ఈ సంఘ మేమైనట్టు? ఆ సమావేశ మేమైనట్టు? మహాసభ వ్యవహారాలు ఇంత సందిగ్ధంగానూ సందేహాస్పదంగానూ, ఇంత బాధ్యతలేకుండానూ పరిహాసభాజనంగానూ, నిర్వహించబడటం శోచనీయ మనక తప్పదు. నాలుగు నెలలుగా కాటక బాధచేత ప్రజలు నానా కష్టాల పాలవుతూ వుంటే సభవారింకా తప్పలు జేసి దిద్దుకోటంతోనే పుణ్యకాలం కాస్తావెళ్లబుచ్చడం మెచ్చదగిన విషయమేనా? బాధ్యతగల సంస్థల విషయములో ఇలాంటి కార్యనిర్వహణం భావ్యమనిపించుకుంటుందా? ఏవైనా పని చేసేట్లయితే ఆంధ్రమహాసభ వంటి సంస్థలకు దేశంలో సానుభూతి లేక పోలేదు. ప్రజల సానుభూతిని సహకారాన్ని సమకట్టుకోటానికి సభవారే ఇంతవరకూ తగిన కార్యక్రమాన్ని సమకూర్చుకోలేకపోయినారని చెప్పకతప్పదు. ఇంతటనైనా కార్యనిర్వాహకు లీ స్థితిని గమనించుకొంటారని ఆశిస్తున్నాము.

రాయలసీమ మోమనివారణ పేరిట దేశంలో వేర్వేరు సంస్థలు అనేకం ప్రత్యేక ప్రత్యేకంగా ద్రవ్యాన్నీ, వస్తుసామగ్రినీ వసూలు చేస్తున్నవి. అనేకులయా జమా న్యం కింద అనేక సంఘాలు బయలుదేరి నిధిని పోగు చేయటం కంటే ఏదేని ఒక ప్రధాన సంస్థ తరఫున నీ రందరూ ఏకోన్ముఖంగా పనిచెయ్యడం సమంజసమని మా అభిప్రాయం. రాష్ట్రంలోని ప్రజాహిత సంస్థలు ఈ సూచనను గురించి యోచించవలె నని కోరుతున్నాము.

రాకపోకలు

మదరాసు, జూను 18:—
సర్ హెచ్. యం. హుడ్‌గారు బొంబాయినుండి నిన్న చెన్నపురికి వచ్చి అదేరాత్రి ఊదకమండలమునకు వెళ్లిరి. శ్రీ యం. పి. పాయిగారు నిన్నరాత్రి బెంగుళూరుకు వెళ్లిరి.

ఆహారధాన్యముల రవాణా

ఆటంకములు తొలగింపబడినవి

స్వేచ్ఛా వాణిజ్యప్రాంతము విస్తరింపబడినది

న్యూఢిల్లీ, జూను 17:—
ఇండియా ప్రభుత్వంవారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

పశ్చిమోత్తర ప్రాంతములో తప్పతక్కిన భారతదేశమంతటను ఆహారధాన్యముల స్వేచ్ఛా వాణిజ్యమునకు కలఆటంకములన్నియు తొలగింపబడినవి. ఈ పశ్చిమోత్తరప్రాంతములో సింధు, పంజాబు, పంజాబు సంస్థానములు, సరిహద్దు రాష్ట్రము, ఢిల్లీ, కాశ్మీరు చేరియున్నవి. ఒక మాసముక్రింద తూర్పు ప్రాంతమును స్వేచ్ఛావాణిజ్య ప్రాంతముగా ప్రభుత్వమువారు ప్రకటించియుండిరి. ఇప్పుడు తక్కిన భాగములలోనూ స్వేచ్ఛావాణిజ్యము నెలకొల్పుటకు ప్రభుత్వమువారు చర్యలు కొనిరి.

వ్యవసాయదారులు ఖరీఫ్‌పంటను బజారులోనికి రాకుండా చేయుచున్నారు. ఈ ధాన్యము బజారులోనికి వచ్చునట్లు చేయుటకు ధాన్యపు వర్తకులు లైసెన్సులుగాని పర్మిట్లుగాని లేకుండ ఒక రాష్ట్రమునుండి మరియొక రాష్ట్రమునకు ధాన్యమును పంపునవకాశముండును. ఇదివరకు మాదిరిగానే రైతులమీద ధాన్యము సరఫరా యగుటకు ప్రత్యేకాభిమానము చూపబడును.

క్రొత్త స్వేచ్ఛావాణిజ్య ప్రాంతములో కాయ ధాన్యములపై ప్రభుత్వమువారికి గల కంట్రోలు తొలగింపబడినది. ప్రభుత్వము వారు అడ్డుపడరను నమ్మకముతో వర్తకులు కంట్రాక్టులు చేసికొనవచ్చును. ఆహారధాన్యముల కంట్రోలు ఆర్డరు యింకను అమలులో నుండును. కాని ఒకరాష్ట్రమునందలి అధికారులు టోకు వర్తకులకిచ్చు లైసెన్సులు మరియొకరాష్ట్రములో చెల్లునట్లు చేయుటకు సదరు ఆర్డరు సవరింపబడినది.

రాబీధాన్యములు (గోధుమలు, యవలు, సెనగలు మున్నగు ధాన్యములు) పశ్చిమోత్తరప్రాంతములో పుష్కలముగా నున్నవి. వీటిని సేకరించు పనిగూడ చాలా జయప్రదముగా జరిగియుండెను. కనుక వాయవ్య ప్రాంతము మినహాయింపబడును. ప్రభుత్వమువారి ఏజంట్లు ఈ ప్రాంతమునుండి కాయధాన్యములను యెగుమతి చేయుదురు. కాయధాన్యముల సరఫరాపై పశ్చిమోత్తర సరిహద్దుప్రాంతముతోపాటు బ్రిటిషు ఇండియాలో నెచ్చటను ఎట్టి నియమనిషేధములు నుండవు. ఇండియా ప్రభుత్వమువారి విధానమున కనుగుణముగా తమ విధానమును మార్చుకొనవలెనని సంస్థానప్రభుత్వములు కోరబడియున్నారు.

ఈపద్ధతి జూను 16 తేదీన అమలులోనికి వచ్చును. లైసెన్సులు పుచ్చుకొన్న టోకు వర్తకులు దేశమం దేర్పడిన కష్టస్థితిని తొలగించు నవకాశముగూడ నుండును. ప్రజల కవసరమైనంత ధాన్యమును వర్తకులు సరఫరాచేయుటకు కొంతకాలము పట్టును. క్రమేణ వర్తకులు యెక్కువధాన్యము పంపగలుగుదురు. ఇందువలన ధరలుగూడ తగ్గును.

తొలగించరాదని మదరాసు ప్రభుత్వంవారి అభిప్రాయం

మదరాసు, జూను 17:—
సర్ హెచ్. యం. హుడ్‌గారు, అడ్జీవైజరు నిన్న పత్రికాప్రతినిధులతో ముచ్చటించిరి. బొంబాయిలో ఎట్టినిర్ణయములు గావింపబడ లేదనిరి. బీహారు, బెంగాలు, ఒరిస్సా రాష్ట్రాలందు బియ్యంధర నాలుగైదురెట్లు పెరిగినను, మదరాసులో అంతవరకు పెరగకుండా సరఫరము ధరలకు విక్రయింపబడునట్లు చేయబడిన దనియు, ధాన్యంరవాణా కంట్రోలు పద్ధతి తొలగించినచో యీ శోకర్య మంత దనియు ప్రభుత్వం అభిప్రాయ పడుచున్నట్లున్నది. గత వారములో మదరాసులో చిక్కేర్పడుటకు బయటనుండి రవాణా సరుపాయాలు లేక సరకు రాకపోవడమే కారణమనియు, 40000 టన్నుల బియ్యము యితర జిల్లాలలో ఎగుమతిపై వేచియున్నదనియు, 2000 టన్నులు గతపక్షమందనములలో పైర్ద్వారా రాగలుగుట కొప్ప విషయమనియు చెప్పిరి. మదరాసులో లేవనింగు అమలు జరుపుట గూర్చి ప్రభుత్వమువారు యింకను బయట్టి నిర్ణయానికి రాలేదనిరి.

ధాన్యం రవాణా కంట్రోలు విషయమై మదరాసురాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వాలకు వాగ్వాదం జరుగుచున్న దనియు, చెన్నరాష్ట్రానికి ఎట్టి చిక్కు నష్టం కలుగకుండ తమ ప్రభుత్వంవారు చూడగలరనియు హుడుగారు తెలిపిరి.

బొంబాయిప్రభుత్వంవారి రిఫుడు కొన్సిలు సభకు ఆహ్వానింపగ, ఇండియాప్రభుత్వం ఆహారశాఖకార్యదర్శి మేజరు జనరలు వుడుగారు తీరిక లేదను కారణమున పోలేదని తెలియుచున్నది. బొంబాయికి దిగుమతుల గూర్చి కేంద్రప్రభుత్వ ప్రతినిధితో బొంబాయి ప్రభుత్వంవారు చర్చింప దలచి ఆహ్వానింది యుండిరి.

బియ్యం గుర్తుచీట్లు

మదరాసులో నేటినుండి పంచబడును

మదరాసు, జూను 17:—
మదరాసు కలక్టరుగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

బియ్యం గుర్తుచీట్లు ఎ. ఆర్. పి. క్రేంద్రాలందు రేపటినుండి జారీచేయబడును. కిరసనాయిలు కూపనుచీట్లు చూపినచో యివి ఇవ్వబడును. కిరసనాయిలు చీట్లు లేనివారికి ఎ. ఆర్. పి. వారు నివాస మెరిగించినచో గుర్తుచీట్లు యిత్తురు. గుర్తుచీట్లను అందులో పేర్కొనబడిన దుకాణాలలో చూపినచో రెండు రోజులకు ఒక రూపాయి బియ్యం ఇవ్వబడును. సోమవారం 21 వ తేదీనుండి బియ్యం ఒడంగబడును. ఈ గుర్తుచీట్లు కావలసినవారు చేరవసున్న ఎ. ఆర్. పి. డిపో వద్ద 18 వ తేదీనుండి బడయవచ్చును.

యూరోపియనులకు బియ్యంతగ్గించేరు

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:—
మదరాసు రాష్ట్రంలో యిప్పుడు సరిపోవునన్ని బియ్యం గలవు. అయినను సరకు మిసుల్వుటకు అన్నివిధాల ప్రయత్నించాలి కావున యూరోపియనులకు భోజనాలు పెట్టు హోటలుయజమాను లందరు తాము తయారుచేయు ఆహారపదార్థములలో 'అన్నం' వండరాదని కోరబడిరి.

కార్పొరేషను సభ

మదరాసులో బియ్యం గిరాకినిగూర్చి చర్చింప పలువురు కార్పొరేషను సభ్యులు కోరినందున కార్పొరేషను ప్రత్యేకసభను 29 వ తేదీ సాయంకాలం 5 గం. మేయరు గారు ఏర్పాటుచేసిరి. ఆ సభ ముగియగానే పూండి రిజర్వాయరు కట్టుట త్వరగ ముగించి సత్యమూర్తి రిజర్వాయరు అను పేరుపెట్టవలెనను తీర్మానము చర్చించుటకు ప్రత్యేక సభ జరుగును.

దెందులూరు పంపింగు స్కీము

లక్షరూపాయల గ్రాంటు

మదరాసు, జూను 18:—
సత్యాభివృద్ధి విధానము ననుసరించి ప్రభుత్వంవారు దెందులూరు పంపింగు స్కీమును కొన్నిషరతులపై వెంటనే అమలు జరుపవలసిందిగా ఉత్తరువు చేసిరి. దీనివలన ఏలూరు తాలూకాలో సోతనూరు, కొమెరిపల్లి, దెందులూరు గ్రామాలందు 145-84 ఎకరాలున్ను సీతాంగన చెరువు ఆయకట్టుక్రింద 145-84 ఎకరాలున్ను సాగనగును. దీనికి ఖర్చు రూ. 1 లక్షకు మించరాదు.

కీ॥ శే॥ ది. బ. కే. గోవిందాచారిగారు

బర్మాషెల్ కంపెనీలో పెద్ద ఉద్యోగి ది. బ. కే. గోవిందాచారిగారు (66) యీదినం ఉదయమున 4 గంటలకు స్వగృహములో హఠాత్తుగా నసిపోయిరి. కొంతకాలంగా అతడు జబ్బుగానుండెను. అంత్యక్రియలు నేడుదహనమునజరిగెను. వారి జ్ఞాపకార్థం బర్మాషెల్ కార్యాలయం యీవారం మూయబడెను.

ఆర్డ్నెన్సు ఫ్యాక్టరీ ఉద్యోగము అంగీకరించవందుకు జరిమానా

మందుగుండు తయారుచేయు పని నెలియుటకై నీలగిరి వాస్తవ్యుడు యస్. నెల్లీకట్టి అను వాడు ఒక ఆర్డ్నెన్సు ఫ్యాక్టరీలో ఉద్యోగానికి దరఖాస్తు పెట్టి నియామక ఉత్తరువు అందిన మీదట కూడా పనిలో చేరక పోయినందుకు అతనిపై ఎమ్మూరు లో మూడో రాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామనాయుడుగారివద్ద నేమనలు కెక్కినకలసర్వీసు ఆర్డినెన్సు క్రింద కేసు చేయబడెను. ఫ్యాక్టరీ అధికారులు రోజుకు రెండు రూపాయలు జీతము యిచ్చునట్లు నియామక ఉత్తరువులో పలికిరి. కాని ముద్దాయి రోజుకు మూడురూపాయలు కావలెనని కోరి పనిలో చేరకపోయెను. ఆలా పనిలో చేరకపోవుట నేరమని మేజిస్ట్రేటు నిర్ణయించి ముద్దాయికి రూ 50 జరిమానాను విధించెను.

బ్లాక్‌మార్కెటు సమస్య

మదరాసులో బియ్యం కేవనింగు ప్రారంభించేలోపున భిక్షుకులను తొలగించాలనియు, కేవనింగు మొదలయినాక బియ్యగాండ్రకు ఎవ్వరూ ఎటువంటిదానమువేయు లేదు గనుక వారిస్థితి చాల అన్యాయమగుననియు తెల్పుచు, కార్పొరేషను డిప్యూటీమేయరు ఎ. పార్థసారథినాయకుడుగారు ప్రభుత్వంవారికి వ్రాసిరి.

అరెస్టులు - శిక్షలు - విడుదలలు - జరిమానాలు

వెరోలువీద విడుదల

కటకు, జూను 16:—
సమాజ పత్రిక సంయుక్త సంపాదకుడైన రాధానాథరథుగారిని కటకం చెరసాలలో సెక్యూరిటీ ఖైదీగా వుంచారు. వీరి తండ్రికి జబ్బుగా వున్నందున తన తండ్రిని చూచేందుకు రథుగారిని పెరోలువీద వదిలేశారు.

పోలాపూరు జిల్లాకు చేరినవారిని కొంతమందిని ఎరవాడ చెరసాలలో సెక్యూరిటీ ఖైదీలనుగా వుంచారు. వీరిలో 12 మందిని యెట్టి షరతులున్ను లేకుండా వదిలేశారు.

అహమదాబాదుజిల్లాకు చేరిన 40 మంది రాజకీయఖైదీలను అహమదాబాదు చెరసాలనుంచి వదలివేయవలెనని దొరతనంవారు వుత్తరువు చేశారు.

కరాచీ సెంట్రలు జయిలులో సెక్యూరిటీ ఖైదీలుగా వుంచబడిన కరాచీ జర్నలిస్టు పాథమలు అగాచీగారినిన్ని మరి మూడునిన్నీ వదిలేశారు.

బెల్గాం చెరసాలలో రాజకీయ ఖైదీలుగా వుంచబడినవారిలో 200 మందిని యిప్పటివరకు వదిలేశారు.

జుర్మానాలు

బెల్గాంలో బెల్గాం సమాచార అనే పత్రికకు సబు ఎడిటరుగావున్న పరులేకరుగారి వద్ద అక్రమపత్రాలు దొరికినందున యితనికి 30 రూపాయిలు జుర్మానా వేశారు.

గాంధిజయంతిరోజున తన దుకాణమును మూసినందుకు బెల్గాంలో వకవర్తకునికి 150 రూపాయిలు జుర్మానా వేశారు.

భారత కాంగ్రెసు సంఘ సభ్యుడైన ఇసప్పరసామిగారు సభలో మాట్లాడినందుకు యితనికి 30రూపాయలు జుర్మానా వేశారు.

సమష్టి జుర్మానా

వీహారులో మహారాష్ట్ర జిల్లాలో అర్రా తాలూకాలో నరపీరపురం మీద వెయ్యి రూపాయలున్ను, కరాకు గ్రామం మీద 2500 న్ను, జమపను గ్రామంమీద 2000 న్ను, కరుమురహీ గ్రామంమీద 4000 రూపాయిలున్ను సమష్టిజుర్మానా వేయబడెను.

శిక్షలు అరెస్టులు

జురహాటులో కరపత్రాలను పంచిపెట్టినందుకు వకనికి వకసంవత్సరం కఠినశిక్ష వేయబడెను.

ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేశారు. వీరిని చెరసాలలో సెక్యూరిటీ ఖైదీలనుగా వుంచారు.

జబులుపూరులో పీఠులలో తేకలు పనిచేసినందుకు ముస్తరికి చెరి నాలుగు నెలలు కఠిన శిక్షను చెరి 100 రు జుర్మానాను వేశారు.

కోర్టుధిక్కారనేరం కేసు

28 తేదీకి వాయిదా వేయబడినది

కలకత్తా, జూను 17:—
ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ ఖైయిరు, హోం డిపార్టుమెంటు అడిషనల్ సెక్రెటరీపార్థరు, మున్నగువారు కోర్టు ధిక్కారము గావించినరనియు, వీరిని ప్రాసిక్యూటు చేయుటకు అనియు శరశాఖ లెనర్జీగారు కలకత్తా హైకోర్టులో దరఖాస్తుపెట్టి, కోర్టువారి నిర్ణయ మూ పొందియుండెను. ఈకేసుపై హియరింగు నేడు జరుగవలసి యుండెను. కాని అడ్వొకేటు జనరలు ఎస్. ఎం. బోసుగారి దరఖాస్తుపై కేసు హియరింగు జూన్ 28 తే వాయిదా వేయబడెను.

కోర్టు ధిక్కారనేరమునకై అధికారుల మీద ప్రాసిక్యూటు చేయవలెనని డిటినియూ వీహారెండు దస్తుగుజుదారు పరమున మారా పత్తానుగ్రహ కన్యలెచ్చిన కేసు 21 తే విచారణకు రావలసియుండెను. ఈ కేసు గూడ జూన్ 28 తే వాయిదా పడినది.

ఫెడరలుకోర్టు తీర్పు

ప్రీవీకౌన్సిలులో అపీలు

కలకత్తా, జూను 17:—
స్పెషలు క్రిమినలుకోర్టులు సక్రమమైనవి కావు అని ఫెడరలుకోర్టువారుకూడా తీర్పు చేసినందున దానిమీద ప్రీవీకౌన్సిలులో అపీలుచేయడానికి జూలసిన ధనమునంతా ఇండియాదొరతనంవారు యిచ్చేయెడల ప్రీవీకౌన్సిలులో అపీలుచేయడానికి బెంగాలు దొరతనంవారు నిశ్చయించారని తెలిసింది.

స్పెషలుకోర్టుల ఆర్డినెన్సులో కొన్ని షరతులు సక్రమమైనవి కావని కలకత్తా హైకోర్టు స్పెషలు బెంచివారు తీర్పు చెప్పారు. దానిమీద బెంగాలు దొరతనంవారు ఫెడరలుకోర్టులో అపీలుచేశారు. ఫెడరలుకోర్టువారు అపీలును కొట్టివేసి హైకోర్టువారి తీర్పునే ఖాయపరిచారు. దానిమీద యిప్పుడు ప్రీవీకౌన్సిలులో అపీలుచేయవలనని బెంగాలు దొరతనంవారు కోరుతున్నారు. (యు. ప్రె)

తెనాలిలో 26-5-43 తేదీన జరిగిన
వివాహము

వరుడు చీరాల ఆంధ్ర, హిందూపత్రికకు పలేఖరి చింతలపాటి వెంకటేశ్వర్లుగారి సమారుడు చి॥ మహాదేవశాస్త్రి. వధువు గుంటూరుజిల్లా కలెక్టరు ఆఫీసులో పని చేయుచున్న దోస్తుల ఆంజనేయులుగారి జ్యేష్ఠపుత్రిక చి॥ సౌ॥ వెంకటసుబ్బలక్ష్మి.

కుష్ఠు, బొల్లి వైగెరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

ద. ఆ. భారతీయుల నిరోధ శాసనము

ఢిల్లీలో నాయకుల సమావేశానికి గౌ. ఖరేగారి ఆహ్వానము

ఢిల్లీ, జూను 17:—
దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న భారతీయులకు ప్రతికూలమైన పెర్గింగు చట్టము అనే పేరుగల వక పౌరచట్టము దక్షిణాఫ్రికా పార్లమెంటులో ఆమోదించబడెను. దీనిని గురించి ఆలోచించుటకు ఢిల్లీలో నాయకులసభను జరపడానికి రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులైన డా॥ ఎన్. బి. ఖరేగారు నిశ్చయించారు.

ఈ సభ ఢిల్లీలో జూలైనెల 7 వ తేదీన జరుగుతుంది. జిన్నా, సావర్కరు, సర్ తేజబహదూరు సప్రూగార్లు మొదలైన నాయకులకు చాలామందికి ఖరేగారు ఆహ్వానాలను పంపారు.

కాబులనివిమానటపాబిళ్లల డొంగతనం

కరాచి, జూను 17:—
విమానటపా దేశీయ విదేశీయ టపాబాయిలనుండి ముద్రవేయనట్టి బిళ్లలను తీసివేసే కుట్రకు సంబంధించిన వారు 8 మంది ఇప్పటికి అరెస్టుచేయబడిరి. పోలీసులు మరి కొన్ని యిండ్లు సోదా చేసినపుడు 5000 రూపాయలకు పైగా విలువగల టపా బిళ్లలు కొరికినవని తెలుపబడుచున్నది. అరెస్టుచేయబడిన వారందరు నిర్బంధమున నుంచబడియున్నారు.

దత్తమండలాల కరువు

మేలో ప్రభుత్వంచేసిన సహాయం

అనంతపూరుజిల్లాలో కేంద్రాలు

మదరాసు, జూను 18:—
ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

దత్తమండలాలలో కరువు నివారించుటకై బళ్లారిజిల్లాలో 21 సహాయకేంద్రాలు, కర్నూలుజిల్లాలో 3 కేంద్రాలు స్థాపింపబడినవి మే మాసంలో పనిచేసినవి. సగటున దినానికి బళ్లారిజిల్లాలో 1,17,930 పనివారు 32,964 వారి ఆశ్రితులును, అనంతపురం జిల్లాలో 42,660 పనివారు 12,689 ఆశ్రితులును, కర్నూలు జిల్లాలో 13,752 పనివారు 3,153 ఆశ్రితులును లాభం పొందిరి.

మొత్తంమైన 1943 మాసంలో యీపనులకు రూ 8,94,400 ఖర్చు ఆమోదించబడినది. ఇది కాక బళ్లారిజిల్లాలో పనివారికి ధాన్యం రూపంలో మూలి యివ్వబడింది.

పైమాడు జిల్లాలలో యింతవరకు కరువు పనులకు రూ 70 లక్షలు ఖర్చు చేసితిమి.

బంగారు పెండి ధరలు

చెన్నపురి, జూన్ 18:— 1-0 ఔ.

నవరసు 1-కి	(బోసు ధర)	53-0-0
నవరసు 1-కి	(చిల్లర ధర)	50-4-0
పెద్దా బంగారు	(తులం)	83-0-0
నోట్లా యూసా తులము 1-కి		82-4-0
నీమపెండి తులము 100-కి (కాడి)		125-0-0
పెండి తులం	1-కి	1-5-0

ఈ వారపు చిత్రాలు

తెలుగు:
క్రౌన్—"బాలనాగమ్మ"
సెలెక్టు—"భక్తపోతన"

అరవం:
కినిమా సెంట్రల్—"ఆర్యమాల"
సరస్వతి—"మాణిక్యవాచకర్"
గెయిటీ—"కన్నగి"
బ్రాడ్వే—"దేవకన్య"
సన్—"అశోకకుమార్"
పారగన్—"కుచేలా కుచేల"

హిందీ:
వెల్లింగ్టన్—"పుకార్"
ప్రభాత్—"జమీందార్"
స్టార్—"మీరాబాయి"
సాగర్—"ఫిర్ - మిలెంగే"

ఇంగ్లీషు:
ఎల్‌ఫిన్‌స్టన్—"The Invaders"
రాక్స్—"Beyond the BlueHorizon"
మినర్వా—"A Yank in the R. A. F."
న్యూగ్లోబ్—"Ten Gentlemen From west Point"
బెస్టువిండ్—"Alibi"
కానికో—"Mrs. Miniver"

ఆందమైన 6 వ వారం
మదరాసు
సెలెక్టులో
18-6-43 శుక్రవారంనుంచి
24 వ వారం
ప్రతిరోజు సా॥ గం. 6-15, 9-30 లకు
శని, ఆదివారాలలో
మధ్యాహ్నం గం. 2-45 లకు మ్యాటినీలు.
వాహినీవారి
ఉజ్వలమైన భక్తిరస చిత్రం
భక్త పోతన
నాగయ్య, మాలతి, బేబీవనజ.

రూ. 1,000 లు పందెం
అద్భుతమైన పరిశోధన
మాజిక్ ఉంగరం
మాజిక్, కనికట్టువిద్యమూలంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ బేమి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించ గలుగుతారు. వేయేల ఈ ఉంగరం మీకు అంగరక్ష. వెల రు 1-15-0 లు పోస్టేజి వేరు. గుణంలేదని ఋజువు చేస్తే వెల వాపసు. 2 (2-80)
SHRI RATNAGIRI SWAMI,
P.B. No.282, (A.P.M.) LAHORE.

బిడ్డలకు
శ్రేష్ఠమైన
ఆహారాన్ని
యిప్పటికీ
చౌకధరకు
మీరు
కొనవచ్చును
Sunshine
గ్లాక్సో
ఉష్ణదేశాలలో బిడ్డలకు సన్‌షైన్ గ్లాక్సో మంచి ఆహారము. ఏ ఋతువులోనైనా వాడిన్నలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పాలు, పంచదార ఏమీ అక్కర్లేదు. చెన్నైలో ఒక్కపిణ్ణంలో తయారు చేయబడ్డు. మీబిడ్డ గ్లాక్సోతో పెరుగును.
అన్ని మందులలో కొరుకును. దరహెచ్చులేదు.
G 2.
ఇండియాలో అంతటను సరఫరాలు ధారాళంగా వున్నవి.

ఆంధ్రదేశ వార్తలు

కొవ్వూరు

జూను 16:—కొవ్వూరు పట్టణమందున్న, సహకార నేత పారిశ్రామిక సంఘంవారు తమ నేత వస్త్రములను చవకగా విక్రయించుటకు రమారమీ వారం పదిరోజులు నుండి ప్రారంభించిరి. (స్వ. వి.)

పెనుగంచిప్రోలు

జూను 15:—స్థానిక మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ మద్దేర సత్యప్పగారికిని వారి బంధువులలో ఒకరికిని వివాహము సంభవించి కొట్లాటజరిగి, సత్యప్పగారు తీవ్రగాయములకు గురియై ఆస్పత్రియందున చేర్పబడియున్నారు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం

జూన్ 16:-కడకట్లగ్రామ కాపురస్తుడు బడేటి సత్యనారాయణ, పడాలగ్రామ కాపురస్తులు పచ్చ తిరుమలయ్య, కే. వీరాస్వామిగారలు పొలములో నీళ్లుకలిపి అమ్ముచున్నారని నేరము క్రింద మొదటివానికి రు 20/ లున్నూ మిగతావారికి వెలి 10 రూలున్నూ కొవ్వూరు స్పెషలకోర్టు మేజస్ట్రీటు శ్రీ చెన్నాప్రగడ సత్యనారాయణగారు జరిమానా విధించిరి. (స్వ. వి.)

చీరాల

జూన్ 15:—చీరాల హైస్కూలు ప్రాతనిర్వాహక సంఘ వార్షిక సమావేశము శ్రీయుత మద్దు సాంబమూర్తిగారి అధ్యక్షతను నిన్న జరిగినది. ఉదయం కార్యనిర్వాహకసభ జరిగినది. మద్దు శివసాంబమూర్తి ప్రెసిడెంటుగను, మద్దు విశ్వనాథం, కార్యదర్శిగాను, మద్దు క్రిష్ణయ్యగార్లు కార్యదర్శులుగను ఎన్నుకొనబడిరి. సాయంకాలము బహిరంగ సభ జరిగెను. ఆటలలో నెలుపొందినవారికి బహుమతి పత్రకములు బహుమానము యివ్వబడెను. చౌ చౌ నాటకము ప్రదర్శింపబడెను. (స్వ. వి.)

చింతలపూడి

జూను 15:—శ్రీ సరస్వతీ గ్రంథాలయములో చింతలపూడి యువజనసంఘసభ్యులు సమావేశమై ఈ దిగువవారిని నూతన సంవత్సరమునకు కార్యవర్గముగా ఎన్నుకొనిరి. శ్రీ రామమల్ల సుబ్బారావుగారు (అధ్యక్షులు), శ్రీ కొత్తపల్లి లక్ష్మీనారాయణగారు (కార్యదర్శి), కార్యనిర్వాహకసభ్యులు: 1. అద్దాల సింహాచలం, 2. జల్లిపల్లి సర్వేశ్వరరావు, 3. శ్రీరాముల అప్పలాచారి, 4. కంచన కాశీ విశ్వనాథరావు, 5. అబ్బులోగపూర్ సాహెబు, 6. మేడుకొండూరు జగన్నాథరావు, 7. కంభంపాటి వెంకటేశ్వరరావుగార్లు. (స్వ. వి.)

వత్తికొండలో ఆహార పదార్థాల సప్లయి కమిటి

పత్తికొండ, జూను 14:—

పత్తికొండ కిటింగురూమునందు, పుర ప్రముఖులెల్ల సమావేశమై ప్రస్తుతము ప్రజలకు భోజనాదివసతులకు తగు ధాన్యము దొరకక చాలా యిబ్బంది గలుగుటవల్ల ఈ ఇబ్బందులను తొలగించుటకు ఒక కమిటీ నేర్పరచిరి. ప్రతియింటిలోగల స్త్రీప్రజలసంఖ్య పట్టికను తయారుచేసి ప్రతిఇంటికి ఎంతెంత ధాన్యము కావలయునో తెలిసికొని రేషనింగ్ కార్డు నిచ్చుటకు కమిటీవారు పని చేయుదురు. అన్నివివరాలు శ్రీ కలెక్టరు గారికి తెల్పి ధాన్యము సప్లై అగునట్లును, ఆ ధాన్యము కో-ఆపరేటివ్ స్టోర్సు ద్వారా సప్లయి కావలెనని వీరు తీర్మానించుకొనిరి. ఈ కమిటీకి ప్రెసిడెంటు యం. రామసుబ్బయ్య (వకీలుగారు), శ్రీ బరి కరణం శ్రీరాములుగారు, సెంబర్లు శ్రీ బొంతల సుబ్బయ్యగారు, అమరావతి నుల్లయ్యగారు, శ్రీ మాధవయ్యగారు (డాక్టర్) శ్రీ వసంశంకర శర్మగారు, శ్రీ బి. బండపల్లిగారు, శ్రీ టి. లక్ష్మీనరస్యయ్యగారు, శ్రీ వి. నారాయణప్పగారు మరికొందరు. (స్వ. వి.)

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు మహాసభ

జూన్ 16:—ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు మహాసభ 14, 15 తేదీలలో ఒంగోలు పార్టి ఆఫీసులో జరిగింది. మాదాల నారాయణస్వామి అధ్యక్షత వహించాడు. జిల్లా కమ్యూనిస్టు పార్టి మహాసభా రిపోర్టు చర్చించబడింది 15 తేదీ రాత్రి రామారావు, కోటేశ్వరరావు, గోపాలరావు (తెనాలి) గార్లు "బాబురావు" అనే లైటు బుర్రకథ చెప్పారు. గొల్లపేసాలు పేరారు. (స్వ. వి.)

పూనాలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి సన్మానం

పూనా, జూను 15:—

పూనాలోని ఆంధ్ర సేవామండలి ఆంధ్ర లైబ్రరీయొక్క ప్రథమ వార్షికోత్సవము యీ నెల 12, 13 తేదీలలో గోఖలేహాలునందు జయప్రదముగా జరుపబడెను. మహాకవి విశ్వనాథ సత్యనారాయణగారిని సన్మానించి గౌరవించిరి. శ్రీ జెంపటి నాగభూషణంగారు అధ్యక్షత వహించిరి.

గుంటూరు కు స్త్రీల కళాశాల సత్వర స్థాపనకు పురపాలక సంఘం తీర్మానం

గుంటూరు, జూను 16:—

గుంటూరు పురపాలక సంఘపు అత్యవసర సమావేశము నిన్న సాయంకాలము పురపాలకసంఘపు భవనములో శ్రీయుత రావుబహదూర్ తెల్లాపల జాలయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడెను. సమావేశమునకు కమీషనరు శ్రీయుత ఎస్. కృష్ణయ్యశెట్టిగారు హాజరైరి.

పురపాలక సంఘము స్త్రీల కళాశాల స్థాపించు విషయములో రావు బహదూర్ సుబ్బరావుగారు యుద్ధానంతరము ఈ పనిని పురపాలకసంఘము పూనుకోవచ్చునియు, యిప్పుడే పన్నులభారం అధికముగా నున్నదనియు నుడివిరి.

శ్రీయుతులు శంకా పూర్ణచంద్రరావు, పంగలూరి శేషతల్పశాయి పై సభ్యుని అభిప్రాయముతో యేకీభవించక, కళాశాల స్త్రీలకు గుంటూరులో అత్యంతావసరమనియు, ఆంధ్రదేశములో నెచ్చటను స్త్రీలకళాశాల లేదనియు, ప్రభుత్వమువారు పురపాలక సంఘపుతీర్మాన మామోదించిన తరువాతను, వాయిదా వేయుట తగదనియు, తక్షణమే కళాశాల స్థాపించవలెనని నుడివిరి.

చివర క్రిందితీర్మాన మామోదింపబడెను. "ప్రభుత్వమువారు సూచించినప్రకారము పురపాలకసంఘపు "జనరల్ నిధి"నుండి సంవత్సరమునకు రూ 5000/- ఈ కళాశాలకై ప్రత్యేకముగా తీసిపెట్టవలెను." యీ స్త్రీ కళాశాల విషయమై తగిన "రిపోర్టు" తయారు చేయుటకును, ఈ విషయమునకు సంబంధించినవారిదగ్గరకు రాయబారముగ వెళ్లుటకు 9 మందిగల ఉపసంఘమునియమింపబడెను."

కిరసనాయిలు రేషనింగు కార్డులు

తరువాత విషయము "కిరసనాయిలు రేషనింగు కార్డు" దీనిని గూర్చి తీవ్రవిమర్శ జరిగెను. శ్రీయుతులు శేషతల్పశాయి, రావు॥ ఆర్. సుబ్బరావు, తదితరసభ్యులు, "కిరసనాయిలు రేషనింగు కార్డులు" తయారుచేయు విషయము చాల అసంతృప్తికరముగా నున్నదనియు, బీదప్రజలు చాల యిబ్బంది పడుచున్నారనియు నుడివిరి. ఈ విషయమున శ్రీయుత పి. వి. కృష్ణయ్య పౌదరికి గారివల్ల ఈ క్రింది సూచన పురపాలక సంఘ సభ్యులచే యేకగ్రీవముగా ఆమోదింపబడెను.

(1) ప్రస్తుతము రేషనింగుకార్డుల తయారుచేయు పద్ధతి చాల అసంతృప్తికరముగా నున్నది.

(2) ఇప్పుడు రేషనింగుకార్డు ఎవ్వరికిచ్చుచున్నారో, వారే సరిగా దానిని ఉపయోగింపజాలకున్నారనియు అంతేగాక కార్డులో తెలుపబడ్డపర్తపుడెక్కడ లేదనియు, దానిని తెలుసుకొనుట దుస్సాధ్యముగానున్నది.

(3) ప్రతి కార్డులోను రేషనింగు కార్డులకు బట్టి "కిరసనాయిలు" యిచ్చుటకు ఆయా వార్డులలో యిద్దరు వర్తకులను నియమింపవలెను.

(4) ఆ వార్డులోనున్న పురపాలక సంఘ సభ్యులుకాని, ప్రభుత్వోద్యోగిగాని పలవాయిచ్చినయెడల, హెల్తు ఆఫీసరో కమీషనరో, మ్యునిసిపల్ ఇంజనీయరో "సప్లిమెంటులు" రేషనింగు కార్డులు యిచ్చుటకధికార మివ్వవలెను.

(5) ముద్దరు సభ్యులుగల రాయబారము స్వేచ్ఛగా కలెక్టరుతో కలుసుకొని, వారికి పైవిషయములు తెలియజేయవలెను. అంతట సమావేశము ముగిసెను. (స్వ. వి.)

చీరాల రెడ్‌క్రాసు సొసైటి

చీరాల, జూను 14:-ఈ పూరి ఇండియన్ రెడ్‌క్రాసు సొసైటీ బ్రాంచి సభ మొన్న సాయంకాలము శ్రీ పూటుకూరి ఉపేంద్ర ప్రభుగారి అధ్యక్షతను జరిగినది. రావోపు సంవత్సరమునకు ఈ క్రింది వారితో నూతన కార్యనిర్వాహకవర్గము ఏర్పాటు కాబడినది. ప్రెసిడెంటు:—శ్రీ పూటుకూరి ఉపేంద్రప్రభుగారు. రావుల హరిప్రసాదరావు పంతులు కొత్తనూతు రంగనాయకులు గుప్త, పొట్టి వీరయ్యశ్రేష్ఠిగారు ఉపాధ్యక్షులు. డాక్టరు ఎస్. రామారావుగారు కార్యదర్శి కోశాధికారి, శ్రీమతి ఓ. ఎం. జి. కృపాబాయి (లేడీ డాక్టరు) జాయింటు కార్యదర్శి సభ్యులు:— పి. పయిడయాచార్యులు, ఇ. కోటిరెడ్డి, పూటుకూరి రామయ్యశ్రేష్ఠి, ఇ. పాలనుస్, పణ్యం లింగబాబు, పందరబోయిన నాగేంద్రుడు, చుండూరు రంగనాయకులుగుప్త, రావుల జేవేంద్రబాబు పంతులు, డాక్టరు కె. కోటేశ్వరలింగం, డాక్టరు వీరకవి వెంకటసుబ్బయ్య, ఎస్. కాసురాజు, నూనె గోవిందరాజులుశ్రేష్ఠి, కుప్పిలం నారాయణగార్లు.

చీరాలలో కుటీరపరిశ్రమల కాన్సులకేంద్రమును స్థాపించవలెనని తీర్మానింపబడెను. పైకేంద్రమునకు రు. 100 లు కిమ్మటుచేయు హామీను యిచ్చుటకు వాగ్దానముచేసిన శ్రీ పూటుకూరి రామయ్యశ్రేష్ఠిగారికి, కేంద్రమునకు ఒక సంవత్సరమునకు సరిపోవు మందుల ఖర్చు భరించుటకు వాగ్దానముచేసిన శ్రీ పొట్టి వీరయ్యశ్రేష్ఠిగారికి వారి ఔదార్యమునకు సభవారు ప్రశంసించుచూ తీర్మానములు గావించిరి. (స్వ. వి.)

ఆంధ్రమహాసభ కార్యసంఘసమావేశం

ప్రధానకార్యదర్శి ప్రకటన

విశాఖపట్నం, జూన్ 17:—

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి పన్నేటి సత్యనారాయణగారు యీక్రింది తంతివార్తను పంపారు.

ఆంధ్రమహాసభ కార్యసంఘ సమావేశమును ఈ నెల 20 వ తేదీని జరుపవలసిందని మహాసభాధ్యక్షుడు సర్ విజయగారు కోరినందున యీ సమావేశము యీ నెల 20 వ తేదీ ఉదయమున విశాఖపట్నంలో జరుగుతుంది.

తూ. గో. జిల్లా నిర్మాణ కార్యక్రమ సంఘం

కాకినాడ, జూను 16:—

ప్రస్తుత యుద్ధపరిస్థితులచే దేశమును బాధించుచున్న వస్త్రవస్త్రలేమిని నివారించుటకు సాధనమైన స్వావలంబన ఖాదీయుత్పత్తియందునూ గృహపరిశ్రమలద్వారా గ్రామ పునర్నిర్మాణమునందునూ, విశ్వాసము, సామరస్యతగల 20 మంది ప్రముఖులు నిన్నను శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణగారి యింటిలో పిఠాపురమునందు సమావేశమైరి. జిల్లా నిర్మాణకార్యక్రమసంఘమును ఏర్పాటుచేయుటకు అవసరమైన నిబంధనలను తీర్మానించుటకు నిశ్చయించిరి. ముప్పదు సభ్యులుగల అర్థసైజింగు కమిటీని నియమించిరి. ఈ సూసాంతమున కాకినాడలోగాని, రాజమండ్రిలోగాని రాత్రియందును, జిల్లాయందును గల నిర్మాణకార్యక్రమాభిమానప్రముఖులను, ఖాదీయుత్పత్తి దారులను, స్వావలంబనప్రేమీయులను సమావేశపరచుటకు తీర్మానించబడెను. సమావేశముయొక్క తేదీ ముందు ప్రచురింపబడును. (స్వ. వి.)

రాయలసీమకు వైద్యులు కావాలి

కాపాడు, జూన్ 16:—

విశాఖపట్నంజిల్లా కాపాడునుండి ఆంధ్రవైద్యమండలి స్థానికసమితి సభ్యుడు డా॥ ప్రకాశచంద్రసేనాపతిగారు ఈక్రింది విజ్ఞప్తి గావించుచున్నారు:—

రాయలసీమ సోదరులు నేడు మలేరియా మున్నగు వ్యాధులతో ఘోరంగా పీడింపబడుచున్నారు. తగిన వైద్యులు లభ్యమవకపోవుటచే వారు పడు యాతనలు వర్ణనాతీతములు కాన, భూతదయాపరులగు ఆయుర్వేద వైద్యులు ఆంధ్రవైద్యమండలి తరపున రాయలసీమకు వెళ్లి అచ్చటి సోదరుల స్వాస్థ్యము రక్షింప బయలుదేరి రావలయునని కోరుచున్నాను. అందుకు సిద్ధమయే వైద్యులు నా అడ్రసుకు తెల్పవలయునని ప్రార్థిస్తున్నాను.

కృష్ణజిల్లా రైతుసంఘం

బెజవాడ, జూను 16:—

13 తే సాయంత్రం కృష్ణాజిల్లా రైతు సంఘ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశము జరిగింది. అధ్యక్షులుగా ఉన్న శ్రీ ముక్కామల నాగభూషణంగారు రాజీనామాపెట్టుటనే తిరిగి అధ్యక్షులుగా శ్రీ అనమర్లపూడి సీతారావుగారు యెన్నుకోబడిరి. ప్రధాన కార్యదర్శిగా శ్రీ కొత్రగడ్డ రాజగోపాలరావుగారు యెన్నుకోబడిరి. జిల్లా రైతు సంఘంతరపున పనిచేయడానికి ఆర్గనైజరుగా శ్రీ అల్లూరి పూర్ణాచలపతిరావుగారిని, ఖాళీయైన కార్యవర్గ స్థానంలో శ్రీ సనకాబుచ్చి కోటయ్యగారిని యెన్నుకొన్నారు. (స్వ. వి.)

శ్రీ తలారి గోపాలరావునాయుడుగారి స్మారకదినము

రాజమండ్రి, జూన్ 16:—

14-6-43 వ తేదీ సాయంకాలము శ్రీ॥ శ్రీ॥ తలారి గోపాలరావునాయుడుగారి పేర స్థాపింపబడిన హరిజన పరిశ్రమాలయములో స్వర్గీ గోపాలరావునాయుడుగారి స్మారకదినసభ శ్రీయుత రావుబహదూర్ యస్. శివరాజుగారి ఆధిపత్యమున జరుపబడెను.

ఈ సందర్భమున శ్రీయుత శివరాజుగారు స్వర్గీ గోపాలరావునాయుడుగారి గుణగణములు స్తుతించి, వారు ఆంధ్రదేశమునకు చేసినసేవ, అందులో ముఖ్యముగా దిగువజాత్యుద్ధరణకై వారు గావించిన కృషిని ఎక్కువగా ప్రశంసించిరి. (స్వ. వి.)

చీరాల మార్కెట్టు పరిస్థితులు

జూను 16:—ఇచ్చట కూలికిమాటికి 10 వంతు తిరిగి ధరలు తగ్గినట్లు చేటి వార్తలవల్ల తెలియుచున్నది. దీనివల్ల చాలామంది వర్తకులకు నష్టము విపరీతముగా వచ్చునని అనుకొనుచున్నారు. (స్వ. వి.)

శ్రీ వి. వి. సుబ్బారెడ్డిగారి పెరోలు

కడప, జూను 15:—

శ్రీయుత వి. వి. సుబ్బారెడ్డిగారి పెరోలు కాలము 15 దినములు హెచ్చింపబడినది. (ఓ. వి.)

మదరాసు రేడియో

(20-6-1943 ఆదివారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం. 7-30 గం. స్వాగతం. 7-40 గం. 8కార్డులు. 7-50 గం. తమిళమున వార్తలు. 8-0 గం. 8కార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. శ్రీ. అనంతనారాయణ (గాత్రం) 9-0 గం. జీవన్‌నాటకం. కన్నడం చిత్రం 10-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ. అనంతనారాయణ (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-40 గం. 8కార్డులు. 2-0 గం తమిళమున వార్తలు. 2-5 గం. పాటలు 2-10 గం. వాద్యసంగీతం. 2-30 గం శారదా కల్యాణి (గాత్రం) 3-0 గం. 8కార్డులు. 3-30 గం. ముగింపు.

సాయంకాలం: 4-30 గం. పిల్లలకార్యక్రమం (తెలుగు) 5-0 గం. 8కార్డులు 5-30 గం. పి. యస్. అనంతరామన్ (ఫిడేలు) 6-15 గం. కుమారి సదిన్ దేవశర్మ (గాత్రం) 6-30 గం. ఆంగ్లమున వార్తలు 6-40 గం. మళయాళంలో కార్యక్రమం. 7-10 గం. సి. వి. రామచంద్రన్ (గాత్రం) 7-35 గం. తమిళమున వార్తలు. 7-45 గం. పి. యస్. అనంతరామన్ (ఫిడేలు) 8-30 గం. యూనివర్సిటీ కార్యక్రమం. 8-45 గం. శారదా కల్యాణి (గాత్రం) 9-15 గం. స్థానిక ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. వి. వి. సి. వార్తలు. 9-45 గం. 8కార్డులు. 10-30 గం. ముగింపు.

మదరాసు 2. 48.73; 41-27 మీటర్లు. ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-40 గం. తెలుగులో వార్తలు. 7-50 గం. 8కార్డులు. 8-0 గం. నుండి 10-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 10-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2 గం. వరకు మదరాసు 1 లో వలె. 2-0 గం. 8కార్డులు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. నుండి 8-30 గం. వరకు మదరాసు 1 లోవలె. 8-30 గం. ముగింపు.

సాయంత్రం: 4-30 గం. నుండి 6-15 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-15 గం. మళయాళంలో వార్తలు. 6-23 గం. కన్నడమున వార్తలు. 6-30 గం. నుండి 7-25 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-25 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. 8కార్డులు 7-45 గం. నుండి 9-20 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-20 గం. విశాఖం. 9-30 గం. 8కార్డులు. 10-0 గం. పి. వి. రామచంద్రన్ (గాత్రం) 10-30 ముగింపు

చీరాలలో అగ్నిప్రమాదము

చీరాల, జూను 15:—

గతరాత్రి చీరాలలో రైలుకట్ట సమీపమున కార్మికనివాసములలో అగ్నిప్రమాదము కలిగి సుమారు 50 గుడిసెలు తగలబడినవి. 50 కుటుంబములకు ఇండ్లుపోయి చాలా ఇబ్బందిపడు చున్నారు. చాలా సామాను కొన్ని యింట్లలో రూపాయి నోట్లు తగలబడినవి. గాలి లేకపోవుటచే నష్టము అంతటితో సరిపోయినది. (స్వ. వి.)

హొసపేటలో కలరా

హొసపేటు, జూను 15:—

గత పది పండ్రెండు రోజులుగా హొసపేట యందునను పరిసర పల్లెలయందునను కలరావ్యాధి పొడమినది. కొన్ని కేసులయినవి. ఆరోగ్య శాఖాధికారులు దీని నరికట్టుటకు తీవ్రప్రయత్నములను గావించి కేసులు క్షయమగుచున్నవి. (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో ధాన్యంకొనుగోలు

తాడేపల్లిగూడెం, జూను 16:—

స్థానిక పర్చేజింగు ఆఫీసరు శ్రీ పి. యతిరాజుగారు ఆయా ప్రాంతములకు ప్రజోపయోగము నిమిత్తము నేడు, మదరాసు, మలబారు, విశాఖపట్టణము, బళ్లారి, అనంతపురము ప్రాంతములకు 8,301 టన్నుల బియ్యమును రవాణాచేయించిరి. (స్వ. వి.)

రూ. 1000 బహుమానము
బుతుస్రావం
హెస్టోలైఫ్ పిల్సు ఎక్కువగనుండుట వల్ల నెలసరి మయినా అకస్మాత్తుగా ఆగిపోయిన బుతుస్రావమును ఒక్కరోజులో కలిగించి, నెలసరికు ముట్టు అయ్యేటట్లు కుదుర్చుగలరు. వెల రు. 5-8-0. ఇ. పి. ఫార్మా అండ్ కం. హెస్టోలైఫ్ పిల్: బాధ లేకుండ బుతుస్రావమును తగిన సమయమందు. ఖరీదు రు. 12-4-0. 100వ్యాధులకు.
జన్మనిద్రహీనం
చంటి పిల్లలు పుట్టకుండా వుండడానికి నమ్మకమైన, సురక్షితమైన మార్గం. ఇంజక్షనులూ మాత్రలతోనూ. వెల రు. 3-4. శాశ్వతంగా పిల్లలు పుట్టకుండుటకు మాత్రలు మరియు వెల రు. 7-4. పురుషులకు కలిగించే కొరతకు పరిష్కారం చేయుటకు గ్యారంటీ. ఈ క్రింద ప్రత్యేకించబడిన ఇంగ్లీషులో అరవాలి. 2 (3-79)
ఈ మందులన్నీ మేడ్రాసు సనిచెయ్యటమే కాకుండా బట్టలు కట్టేవారికి రు. 1000 లు బహుమానం.
KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Gwalimandi, LAHORE.

మీరు అధికమంట కోరిన
తగిన ఎరువులు అవసరము
వేరుశెనగపిండి, ఆముదపుపిండి (అన్నిరకములు) ఎముకల పొడి మావద్ద దొరకును.
కాట్రగడ్డ బ్రదర్సు, బెజవాడ.
Tel: "KATBROS" Bezwada.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశంబరు)
అమ్మబడిన మూలధనం రు 3,50,00,000 | చెల్లించిన మూలధనం రు 1,68,13,200
అందవేసిన మూలధనం రు 3,36,26,400 | రిజర్వు తదితర నిధులు రు 1,48,32,000
ది 31-12-42 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 59,65,34,300
హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.
ఇండియాలో అంతటా 140 బ్రాంచీలు, చేతివుకులు ఎలవు. మానేజింగు డైరెక్టరు: ఆర్. డి. శర్మా, ఐ. సి. ఎస్., జి. పి.
రక్షిత యిండియారాజ్యాలలో బ్రాంచీలు:—జమ్మూ, అక్షిప్పి, జెంషెడ్‌పూరు, తిరువాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, కోన్ (ట్రావెంకూరు), ఎర్నాకులం, గుంటూరు, కోయిల్‌పట్టి, కర్నూలు, మధురై, మధుర, నందియాల, కాకినాడ, పొల్లాచ్చి, శేలం, తిరుచ్చూరు, ట్రిచూరు, వాల్తుపురి, ఉదయలూరు, వెలుపురం, విశాఖపట్నం, యిరోడ్.
లండన్ ఏజెంట్లు:—మెసర్సు. లాయిడ్స్ బ్యాంక్ లిమిటెడ్, మెసర్సు. మిడ్‌లాండ్ బ్యాంక్ లిమిటెడ్.
న్యూయార్కు ఏజెంట్లు:—ది నేషనల్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్కు.
అన్నివిధములను బ్యాంకింగు వ్యాపారము చేయబడును. సరసములవారి కెలికికానుము.

మొదటి సంవత్సరపు ఫలితాలు: చాల సంతృప్తికరముగా వున్నవి.
చురుకుగా పనిచేయుచున్నది! సత్యనారాయణ!
ప్రాముఖ్యత వహించుచున్నది.
వసంత్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
సర్ ఫిరోజ్‌షా మెహతారోడ్డు ఫోర్టు, బొంబాయి.
ఛైర్మన్: దివాన్ బహదూర్ హీరాలాల్ ఎల్. కాజీ
తక్కువ ఖర్చులతో లాభకరమైన వ్యాపారం
మద్రాసు ఏజెంట్లు: మోడీ అండ్ మోడీ, రతిన్ బజారు, మద్రాసు.
ప్రాతినిధ్యము వహించి పనిచేయుటానికి పలుకుబడిగలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.



దీర్ఘకాలము ఉపయోగింపదగిన
● ఒక సూదిచేత ఎక్కువ రికార్డులను పాడించవచ్చును.
"హెచ్. ఎం. వి." హైఫిడెలిటి సూదులు
10 సూదులు గల పాకెట్
1-కి వెల రూ. 2/4/-

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూన్ 18:—

(581 జా॥ జా॥ 1-8 ఎస్టు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మిషినపప్పు అక్షీణురకం	
,, ,, ,,	89-8-0 90-0-0
తేరుసెనగనూనె (ఇండ్లీమాకాండి 500 పౌనులు గలది 1-8 నెయ్యరకం	స్టాకులేదు
ఎన్నపెల్లర్	183-0-0 184-0-0
కొంకాయనూనె-8-8 పౌనులు గల డబ్బా 1-8	17-6-0
అముదము (బుల్ డికెలరి) ఎన్నపెల్లరు	
కరి ఇండ్లీమాకాండి 500 పౌనులు గలది 1-8 రకం	215-0-0
పత్తి	
కొచ్చిను	42-4-0 44-15-0

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, జూన్ 18:—

జపాను పట్టుపరికి కనబడునూలు

(5 పౌనుల కట్ట) రు. అ. పై	
64/2 నిట్పాన్ నలుపురకం	47-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (పై) స్టాకులేదు
(150 నెం. 1) జోతి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనుల) జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మంగళగిరి నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	24-8-0
40 నెం. (5 పౌనుల కట్ట) బూడిదరంగు	16-12-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	31-8-0
80 నెం (5 పౌనులు)	48-0-0
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	24-0-0
40 నెం. కామాక్షి (10 పౌ)	32-10-0
40 నెం సోమసుందరం (10 పౌను)	26-8-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	,,
60 నెం కొత్తారి	31-8-0
60 నెం గవలక్ష్మి (5 పౌ)	స్టాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	,,
80 నెం. పయనీరు (5 పౌనులు)	,,
80 నెం.	58-0-0
100 నెం. పయనీరు	,, స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	,,
28 నెం (10 పౌ)	స్టాకులేదు
30 నెం ,,	29-0-0
32 నెం ,,	30-8-0

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకని పెట్టి, వేనకువేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూ॥గో॥

ఆధిక్యత

చూపులకు అందమూ, ధారణ యోగ్యత, మన్నిక, గట్టితనమూ

సౌందర్యమును పెంపొందించు చటలోపాటిలేని

అరవింద

షర్టింగ్సు అండ్ సూటింగ్సు

మంచి వస్త్రములు కొనగ లందులకు ఈ మార్కు గమనించండి

అరవింద మిల్సు లిమిటెడ్

AV 4

రాష్ట్రాలలో మంత్రివర్గాలు

వలుకుబడి లేనివారు ఏర్పాటుచేయడం విపరీతం

మదరాసు, జూన్ 18:—

డా॥ సుబ్బరాయనుగారి అధ్యక్షతను నిన్న సాయంకాలం జరిగిన కోరంగుపోయింది అల్లాపిచ్చేగాను (రాజీనామా నిచ్చిన మున్సిమాలీ రాష్ట్రకార్యదర్శి) రాజకీయ పరిస్థితులగూర్చి అధ్యయనం చేసి. ఇండియాను గ్రేటిషువారు పరిపాలించాలా హింసుపులు పరిపాలించాలా అని అడిగినచో హింసుపులేయని తన అభిప్రాయమైనట్లు అల్లాపిచ్చేగారు చెప్పిరి. ఇండియా స్వాతంత్ర్యమునకు ప్రధాన ప్రతిబంధకం బ్రిటిషుప్రభుత్వమే నని కేబినెట్లోనున్న కాంగ్రెసువారు యత్నములు జరుపుచేసినచో వారికి కోర్టులో ఎదురాంచుటకు ప్రభుత్వం ఎందుకు జంకవలెను. ఒకవేళ కాంగ్రెసువారందరు పదవిని జాతీయప్రభుత్వం ఏర్పరుచుట మంచిదాకాదా అని ఆలోచించి, మంచిదని కోరినచో ముస్లిములనేగ సహకారంతో యంత్రివర్గమేర్పరచవలెనుగాని, ప్రజాబలం లేని యితరపార్టీలకు మంత్రివర్గమేర్పరచ అవకాశ మియ్యరాదని అల్లాపిచ్చేగారు తెలిపిరి. మహామ్మదీయులకు స్వతంత్రయాధికార మియ్యవలెనియు, సి. రాజగోపాలాచారిగారు తిరిగి కాంగ్రెసులో చేరి, జేరాజకీయములందు ప్రధాన పాత్ర వహింపవలెననియు కోరిరి.

డా॥ సుబ్బరాయనుగారు

అధ్యక్షతవహించిన డాక్టరు సుబ్బరాయనుగారు రుజువుపరించుచు, సాయకులు కెయిర్లలో మందగ, బజుట నున్నవారు మంత్రివర్గము లేర్పరచుట కెట్టి కృషియు చేయరనియు అల్లా చేసినచో వారు పాలిశెంట్లవంటి చేస్తున్న త్యాగం వృథాయగునని చెప్పిరి. "యుద్ధం విషయంలో కాంగ్రెసువైఖరి స్పష్టముగ తెలుపబడినది. యుక్తరాజ్యాలు న్యాయం కొరకు పాటుపడుచున్నవని తెలిపియుండిరి. ఇప్పుడ బ్రిటిషు ప్రభుత్వంగాని, సిన్నాగారు గాని తమ వైఖరి మార్చుకొనగాని కాంగ్రెసువారేమి చేయలేరు. కాబట్టి సదుద్దేశాలన్న ఉద్దేశంతో రాజగోపాలాచారిగారు జిన్నాగారి వద్దకు, వైస్రాయి వద్దకు పోయినా నిరాశకలుగవలసిరి. ఉభయులు నిముఖులుగా నుండుటచే నిష్ఫలమయ్యెను."

"ప్రజాదరణలేని సభ్యుల సహాయముతో రాష్ట్రాలలో మంత్రివర్గాలేర్పరుప ప్రయత్నములు జరుగుచున్నవి. కాని యీరాష్ట్రములలో యింతో 100 మంద శాసనసభ్యులను ప్రభుత్వమువారు అరెస్టు చేస్తేగాని మంత్రివర్గము ఏర్పరుప వీలుండదు. కాంగ్రెసు శాసనసభ్యులెవ్వరు తమను శాసనసభకంపిన కాంగ్రెసునకు ద్రోహముచేయరు. పోటుగుండెపుదయము మారలేదని ఇటీవల జరిగిన ఉపఎన్నిక రుజువు చేసింది. కావలిసి ప్రభుత్వమువారు శాసనసభలను రద్దుచేసి కొత్త ఎన్నికలు జరుపవచ్చును. యుద్ధసమయములో ఆస్ట్రేలియా ఆఫ్రికాలందు ఎన్నికలు జరిగి నప్పుడు, అంత కన్న యుద్ధసమయము తక్కువగ నున్న ఇండియాలో ఏల ఎన్నికలు జరుపరాదు," అని డా॥ సుబ్బరాయనుగారనిరి. క్రొత్త వైస్రాయిగారు కన్నా ఏమయిన మార్పుండునేమో చూతాం గాక యనిరి.

వందనము లర్పించుటతో సభ ముగిసెను.

క్రొత్త జిల్లామునసబులు

మదరాసు, జూన్ 18:—

ఈ దిగువవారు జిల్లా మునసబు పనులకు అక్షులంగ మదరాసు పబ్లికు సర్వీసు కమిషనువారిచే నెంచబడిరి:—

వి. కామేశ్వరరావుగారు కాకినాడ. సి. సుబ్బమూర్తిగారు కడప. ఎల్. జగన్నాథరావుగారు, గుడివాడ. వి. వెంకట్రామ గుప్తగారు, తిరుపతి. కె. అప్పలనరసయ్యగారు, విశాఖపట్నం. కె. వెంకటరంగయ్యగారు, అనంతపురము. ఎం. రామదాసుగారు, మదరాసు. ఎం. రామదాసుగారు, నర్సరావుపేట. కె. చంద్రపాలగారు, పి. గోదావరి. మహమ్మదు గౌసుగారు, బళ్లారి.

పై పదిమంది తెలుగువారు.

ఎం. యస్. రామసుందరంగారు, పి. లక్ష్మణను, వి. బలరామయ్య (మదరాసు), పి. నరేశను (మదరాసు), టి. ఎస్. రావలింగం, ఎం. ఎస్. సారంగపాణి ముదలియారు, ఎ. డి. వి. రెడ్డి (మదరాసు), ఎస్. అబ్దులు వాహాబు, రఫీ ఉద్దీనుమహమ్మదాని, ఎం. తాజామలు హుస్సేను, ఎం. ఎ. జమాలుహుస్సేను, డానియలు రాజయ్యగార్లు.

పై పదకొండుమంది అరవవారు.

మరి మూడుగు మళయాళీయులు, ఒక కన్నడీయుడు మునసబులగ నియమింపబడిరి.

మొత్తం 26 లో 7 గురు మహమ్మదీయులు, 2 గురు క్రైస్తవులు, 2 బ్రాహ్మణులు, 15 గురు బ్రాహ్మణేతరులు గలరు.

19-వ ఆర్డినెన్సు చెల్లదు

కలకత్తాహైకోర్టులో విచారణ

(నిన్నటి తరువాయి)

న్యూఢిల్లీ, జూన్ 17:—

1948 వ సంవత్సరం 19 వ ఆర్డినెన్సును ఆక్షేపించుచు కలకత్తా హైకోర్టులో దేబకి వసిలిసను విచారణచేసిన తరువాత ఈ క్రింద ప్రకటింపబడినది:—

ప్ర. న్యా.—19 వ ఆర్డినెన్సువల్ల కలిగిన అచరణ సాధ్యమైన ఫలితం లేమిటి?

అ. జ—క్రిమినలు కోర్టులలో విచారణకు వచ్చిన కేసులలో న్యాయంగా తీర్పులను చెప్పడానికి వారికి చాలా అధికారాలు లభిస్తాయి. కేసులు మోపబడినవారికి అన్యాయం జరుగకూడదు. వారికి అన్యాయం జరుగకుండా చేయడానికి యీ ఆర్డినెన్సు చేయబడెను.

ప్ర. న్యా:—కేసు పక్క కోర్టులో విచారణకు వచ్చేవరకున్న అరెస్టు చేయబడినవానిని జయిలులో వుంచడానికి జయిలరుకు దీనివల్ల అధికారం కలుగుతుంది. తరువాత ఆ మనుష్యుని అరెస్టుచేయడం న్యాయమో అన్యాయమో మేజస్ట్రేటు నిర్ణయిస్తాడు అని నేను తెలుసుకోగలిగాను.

అ. జ:—అరెస్టుచేయబడిన మనుష్యునకు పూర్తిగా న్యాయం కలిగేలాగు చెయ్యడమే క్రి. ప్రా. కోడుయొక్క ప్రధానోద్దేశం. ఆ వుద్దేశానికి భంగం కలగకుండాను దీనిలోని రక్షణలన్నీ వుండేలాగునను మన్నించి దుర్దేశ్యమును అనుభవిస్తూ వుండేలాగు చేయడమే 19 వ ఆర్డినెన్సుయొక్క ముఖ్యోద్దేశం.

న్యా॥ సేనగారు—ఈ కేసు పరిష్కారమైనదని కాదని కోర్టువారు నిర్ణయించేయడల శిక్షితులవదలివేయవలసిందని వుత్తరువు చేయడానికి కోర్టువారికి అధికారం వుందా?

అ. జ—నేరస్థానకు శిక్ష వేయడానికన్నీ వేదం వుందని కోర్టువారు నిర్ణయించగోరేయడల ఆలాగు నిర్ణయించవచ్చును.

ప్ర. న్యా—ఆర్డినెన్సులో నేరస్థాపన (కన్విక్షను) అనేపదమును వాడివుంటే దాని ఫలితం యేమిటి?

అ. జ—ఫలితంలో తేడా యేమీ వుండదు.

ప్ర. న్యా:—అప్పుడు ప్రీకౌన్సిలువారు కూడా కల్పించుకోడానికి వీలులేనిస్థితి కలుగుతుంది.

అ. జ:—శిక్ష (సెంటెన్సు) అనే పదమును వాడకపోవడం వల్ల కూడా యీలాంటి ఫలితమే కొందరు కలగకూడదు? కింజకోర్టులలో చేయబడిన శిక్షలు క్రి. ప్రా. కోడు ప్రకారం చేయబడినట్లే భావించబడవలెనని 19 ఆర్డినెన్సులో వున్న స్పష్టము మా కోర్టుకు అమలుచేయడంవల్ల మీకేమి లాభం వుంది. అని ప్రీకౌన్సిలువారు అపీలుదారుల వకీలుగారి నడిగిరి.

ప్ర-న్యా. శిక్ష అనే పదంకంటె ముఖ్యమైన నేరస్థాపన అనే పదంకూడా అంతే ముఖ్యమే. ఆ పదమును ఆర్డినెన్సులో వదలివేయడానికి నాకు మరేకారణమున్నూ కనబడడంలేదు. ఇతడు కాన్విక్ట (శిక్షపడు చేయబడు) లేక శిక్షించబడినవాడు)అని పిలవబడడానికి యెవరున్నూ కూడా అంగీకరించరు.

ఈలాగు చాలాసేపు ప్రశ్నోత్తరాలు జరిగాయి. తరువాత కేసు వాయిదా వేయబడెను.

హిందూమంత్రితో జిన్నాగారి సంభాషణలు

కరాచీ, జూన్ 17:—

సింధు హిందూ మంత్రి డా॥ హేమను దాసు కథ్వానీగారు యీవారాళ కరాచీలో మస్లీ భా. ము. లీగు అధ్యక్షుడైన ఎం. ఏ. జిన్నాగారితో మాట్లాడారు.

హిందువులకున్ను ముస్లిములకున్ను యేకీభావమును కలిగించేందుకు యీ మంత్రి తన విధానమును సిద్ధపరిచారు. దానిని జిన్నాగారికి తెలియజేశారు. దీనినిగురించి యీవారి మధ్యగల సంభాషణలు చర్చించారని తెలిసింది. ఇటువైపు యీ మంత్రి దీనినిగురించి భా. హిం. మహాసభ అధ్యక్షుడైన వి. డి. సావర్కరుగారితోకూడా మాట్లాడుతానని తెలిపింది.

తాను సిద్ధపరచిన విధానము చరిత్రలో నే అనిన్ని జిన్నాగారికిన్ని తనకున్ను దీనిని గురించి జరిగిన సంభాషణలవల్ల నుంచి ఫలితం కలుగుతుందన్న ఆశ తనకు అధికమయిందనిన్ని మంత్రి హేమచ్చానుగారి వారి విలేఖరులతో చెప్పారు.

భారత అసెంబ్లీలో

డి. ర. చట్టమునుగురించిన తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 17:—

డి. ర. చట్టము 26 వ నిబంధన చెల్లదని ఫెడరలు కోర్టువారున్ను కొన్ని హైకోర్టుల వారున్ను కూడా తీర్పులను చెప్పివున్నారు. గవర్నరు ఈ చట్టంకింద చేయబడిన నిబంధనలను మళ్లీ పరిశీలించే నిమిత్తం (రివిజను) భారత అసెంబ్లీ సభ్యులలో కొందరితోకూడిన వర్గసంఘమును నియోగించవలెనా అనే తీర్మానమును యీవారిజంగారి భారతి అసెంబ్లీసభలో ఉపపాదించగలెనని ఆ సభ్యులలో కొందరు నమ్మచిన్నారు.

జర్మనీపై విమానదాడి

కోలోనుపై బాంబులు

లండను, జూన్ 17:—

జర్మనీలో ఇద్దరగరములలో మానవదిగా ఎన్నదగినది, కోలోను. ఆ నగరము మీద నిన్న బ్రిటిషువిమానములు బాంబులు వేశారు. నిన్న జరిగినదాడి నాలుగవదాడి. యుద్ధమునకు కారణమైన రీకెల్ ఇంజనులను తైలబుడ్లను తయారుచేసే కర్మాగారములను ఈ నగరము తయారుచేయుచున్నది. 1942 మే నెలలో దీనిపైన మొట్టమొదటి యుద్ధవిమానములు దాడిజరిపి యున్నవి.

నిన్న ఉత్తరఫ్రాన్సుపైకి వాలెంసు పట్టణములపైకిరూపు మిత్రవిమానములు పోయినవి. వాటికెల్లా 14 తిరిగిరాలేదు.

కీల్ ప్రాంతంపై దాడి

లండను, జూన్ 18:—

పట్టపు దేశాలన్నీ ఆక్రమిత ప్రాంతముపైనా బ్రిటిషు విమానాలు నిన్న దాడి జరిపాయి. దాడి ఫలితంగా శత్రువులవి తొమ్మిది విమానాలు కూలినవి. మిత్రవిమానాలు మూడు కనిపించటంలేదు.

శత్రువిమానసష్టం

కీల్ ప్రాంతంపై గతవారం అమెరికన్ విమానాలు దాడి జరిపాయి. శత్రువిమానాలు 200 వచ్చి ఎదిరించాయి. అందు 80 శత్రువిమానాలు నష్టపోయాయి. అమెరికావిమానాలు 20 పోయినవి. కీల్‌పై ఇంతి ప్రతిఘటన రావటానికి ముందు వేసువిమానం ఒకటి దీన్ని చూచి ఉండాలనుకుంటున్నారు. ఈ అనుభవాన్ని బట్టి బ్రెమెన్‌పై జరుపదలచిన మిత్రవిమానాలు దాడిజరిపి వచ్చాయి.

జర్మనీలోస్థావ ఒక శత్రువాన నష్టపరుచబడింది. రెండు నెదరాట్టబడినవి.

ఇటాలియను దీవులపై మిత్రవిమానములు

లండను, జూన్ 17:—

సిసిలీ మొదలగు ఇటాలియను దీవులపైన నిన్న మిత్రవిమానములు బాంబులు వేయలేదు. తిరుగకే వేసుకూచివచ్చెను.

ఏగియను సముద్రములో మూడు శత్రువాహనములు మునిపివేసెను.

లాస్ ఏంజిల్స్, జూన్ 17:—

బాంబులతో శ్వంసముచేసి తర్వాత సేన ప్రవేశించిన, సేన ఎక్కువ నష్టముకాకుండ పనిసాధింప వీలగునని అమెరికను విమాన దళాధిపతులలో ఒకరగు సూపెన్సరుగారు చెప్పిరి. విమానాశ్రయములను యుద్ధపరిక్రమలను బాంబులు వేసి నాశనముచేయుట ముఖ్యమనిరి.

నైరృతి పసిఫిక్

జపాను విమానాశ్రయములపై తీవ్రవిమానదాడి

నైరృతిపసిఫిక్కు, జూన్ 17:—

సిలిబీస్ దీవులలోని కెండారీపట్ట నున్న విమానాశ్రయం మీద మిత్రవిమానాలు 16 టన్నుల బాంబులను వేసెను. అంతటి శత్రువిమానాలమీదను విమానఘ్నుఫిరంగులమీదను బాంబులు సూటిగా పడెను. టిమారు దీవి మీద బాంబులు వేయబడెను.

బూకా వద్ద 15 జపానువిమానాలతో మిత్రవిమానాలకు పోరాటం జరిగెను. మిత్రవిమానాలలో 5 గురుమాత్రం గాయపడిరి.

గ్లస్టరు అగ్రవద్దనున్న విమానాశ్రయం మీద బాంబులు వేయబడెను.

జపాను ఆక్రమణలోనున్న బోనాగ్రామము మీదను కాయి నాంటు నా అనే గ్రామంమీదను అటుయారాగ అనే గ్రామం మీదను మిత్రవిమానాలు మరఫిరంగులను కాల్చెను.

3 జపానువిమానాలు సూడెకొటు అగ్రం మీదకు వచ్చి బాంబులు వేసెను. కాని నష్టమేమీ కలుగలేదు.

గుడాల్‌కెనాల్ యుద్ధములో జపాను 77 విమానాలు నష్టపోయింది.

నైరృతి పసిఫిక్ యుద్ధములో శత్రువాహనములు 8 ముంచబడినవి, 12 తగలబెట్టబడినవి.

బీనా—చీనాపై దాడి

లే విమానాశ్రయం దగ్గరవున్న బీనా చీనాపై 30 జపాను విమానాలు దాడి జరిపినవి. మిత్రమండలి కేమీ నష్టం కలగలేదు.

నైరుతి పసిఫికులో శత్రుస్థావలపై మిత్రవిమానాలు నిన్న దాడి సాగించినవి. శత్రువులకు చాలానష్టం కలిగింది. ఒకచోట మూడు గనులపై 8 చేల అడుగుల ఎత్తుదాకా మంటలు లేచినవి.

జబ్బాల్పరుద్వారా 30 వర్తక నౌకలు

మాడ్రిడ్, జూన్ 17:—

మెడిటరేనియన్ నుంచి 30 వర్తకనౌకలు బ్రిటిష్ బ్యాట్లరుమీదుగా అట్లాంటిక్ సముద్రంలోకి వచ్చినవని లాతిజానునుంచి వచ్చిన వార్తలు తెలుపుతుంది. గ్రాబ్రాల్టరులో 20 రు తక్కువగ నున్నవట.

జపానుతో అమెరికా చేసిన యుద్ధం చాలా కఠినమైన యుద్ధంగా చాలా గీర్ణమైన యుద్ధంగా ఉండును.

యుద్ధానంతర సమస్యలు

అమెరికా వైఖరి—నాక్సు ప్రకటన

వాషింగటను, జూన్ 16:—

అమెరికాప్రభుత్వ విదేశాంగకార్యదర్శి కర్నల్ నాక్సు నాడ్ పిట్టరకు యీవారి పత్రికలో మట్లాడుతూ అమెరికన్లకు ఈ క్రింది హెచ్చరిక చేశాడు:—

ఉన్నరాజ్యాలు ఉన్నవాళ్లకు ఉండాలనే ప్రత్యేక హక్కులగూర్చి యుద్ధానంతరం పట్టుపట్టరాదు, లేదా ఉన్నవాళ్లు బాగాభాగం ఉన్నట్లుగానే ఉండాలని గాదంచరాదు. యుద్ధం ముగియటంతోనే ఎవరికి తోచిన రాజ్యాల మర్యాదలకు చూత్రం అంతులేని సమృద్ధి కలదు, సమంజసత్వము ఉంటుందని త్రిమువారు రాదని ఇంగ్లండువారు చెబుతూన్న మాటలలో మనం గూడా మరువరాదు. యుద్ధానంతరం యుక్తమని, న్యాయమని మిత్రరాజ్యాలు గానించిన నిర్ణయాలు, అందరూ గూడా నిష్పాక్షికంగా చిరకాల అమలుజరుపటానికి సంసిద్ధులైనచో తప్ప సుస్థిరమైన శాంతి సాధ్యంకాదు.

సంఘ నిర్మాణం

సేనలను క్రమంగా, లగ్గించవచ్చు. సంఘ నిర్మాణాన్ని పరిశీలించు, సౌకర్యాలను బట్టి ఇది జరుపవచ్చు. యుద్ధాన్నుండి శాంతికి అనుక్రమంగా మారు మన్న ప్రజలపరిస్థితికి వాళ్లను వదలివెయ్యరాదు. గాలిపాన తగ్గటంతోనే దేశంలో జాతీయ ఉద్రేకం ఉంటుంది. మితిమీరిన జాతీయ ఆర్థిక రూర్చులు, ముఖ్యత్వం సహకారానికి మనకు అడ్డంకులు అగును.

అన్యోన్యభావం

పరిశ్రమల పునర్నిర్మాణం చెయ్యవలసి యుండును. వలసశాసనాలు మార్చవలసి యుండును. అంతర్జాతీయ న్యాయనిర్వహణములో న్యాయగర్భములు పాలింపబడవలెను. ఓర్పు, నిగ్రహము, సహనము, పరస్పర అనురక్తవర్తనము, అవసరము. అంతర్జాతీయ నిర్ణయముల పాలించుటకు సరియైన రక్షణ సిద్ధాంతి అవసరము. వీటి పరిణామ కర్తవ్యము, కార్యభారము మీ తరమువారి పైనుంది

అనువుగ ఉపన్యసించెను

వ్రాసిన ఉపన్యాసము చదివి నాక్సు తరువాత ఇట్లు చెప్పెను:—

శత్రువులను పూర్తిగా అణగేటాకా యుద్ధం ఆపరాదు. బలహీన రాజ్యాలపై చెయివాడితనం చూపించు దేశాలను ఇప్పటితో బుద్ధి చెప్పాలి.

దక్షిణాఫ్రికా సేనలు

విదేశాలకు పంపుటగూర్చి స్మట్సుగారి సమాధానం

జోహాన్స్‌బర్గ్, జూన్ 17:—

దక్షిణాఫ్రికాప్రధాని జనరలు స్మట్సుగారు నిన్నరాత్రి బాక్సుబర్గరంగు ఒక పెద్ద పార్టీసభలో ఉపన్యసిస్తూ రాబోవు రోజులలో జరుగనబడిన కడు భారమైనపనులు ప్రతిపక్షులకు దయచేతనైన దక్షిణాఫ్రికాలో అరాచకమే యేర్పడు నని. తాను ప్రారంభించిన పనిని ముగింపునకు దయచేత తన కర్తవ్యమని స్మట్సుగారు నమ్మినారు. దక్షిణాఫ్రికాసేనలను ఆఫ్రికానుండి బయట పంపులుగూర్చి ప్రతిపక్షులు తెలుపుచున్న అనేకమాను ఖండిస్తూ తమ సేనలు బయట పెట్టి పోరాటాలలో పాల్గొనుట కూడా దేశరక్షణార్థమే యని చెప్పిరి.

విస్టులోని టర్కి రాయబారిని రప్పించేశారు

లండను, జూన్ 18:—

విస్టులో టర్కి రాయబారికి జర్మనులు కొన్ని అసౌకర్యాలు కలిగించటంవల్లా, విస్టిప్రభుత్వం అందుకు కావలకపోవటంవల్లా టర్కీప్రభుత్వం విస్టులోని టర్కి రాయబారిని పిలువనంపించిందని జర్మను అధికార బృందంద్వారా వచ్చినవార్త ఒకటి తెలుపుతోంది.

విస్టులో - టర్కికి రాయబార సంబంధవిచ్ఛేదము

అంకారా, జూన్ 18:—

టర్కీ పరిశోధనలకు అమలుజరుపబడిన పాలసీను గూర్చినవాదులకు సంబంధించిన కొన్ని నర్మగర్భ నిబంధనలనుగూర్చి అధికారి పింగుగు. అట్టి అధికారిపదార్థంగా విస్టులోని టర్కీ ప్రభుత్వ రాయబారిని విస్టునుండి టర్కీకి పిలవనిదిగా టర్కీ ప్రభుత్వం, ఉత్తరువు చేసెనని తెలియుచున్నది.

విలువామూలేని హిందూమహాసభ సభ్యుల బిల్లు కమిటీసభ

న్యూఢిల్లీ, జూన్ 17:—

విలువామూలేని హిందూమహాసభ్యుల బిల్లు జాయింటు సెలెక్టుకమిటీ 13 తేదీల నిర్ణయంలోనూ యీ జూన్ మస్లీ న్యూఢిల్లీలో సమావేశమయ్యెను. ఈ బిల్లుల రాయబారం చేయడమనగ కమిటీ ఎదుట లభ్యమైన ప్రాయమును తెలిపెను. శాసనం అవసరమని న్యాయస్త్రీలు చెప్పిరి తరువాత కమిటీవారు సాక్షులందరిని విచారించిరి.

జర్మనీ ఇటలీలకు విపద్దశ

మిత్రవిమానములు కారణము

అర్జెంటీనా, జూన్ 17:—

"జర్మనీ ఇటలీలకు పరిస్థితులు తలక్రిందైనవి. ఆకాశములపై బ్రిటిషువారు పట్టుకొనుటకు, ఉత్తరాఫ్రికాలో మనవి మనవి బలాధిక్యతతోను. మన వాహనములు ముంచుటకు జర్మనులు సంపుచున్న జలాంతర్గాముల సంఖ్యగాను, మన విమానములు పాడుచేసినట్టియు నులచిన్నట్టియు శత్రుశత్రువు విమానముల సంఖ్యగాను ఒకటిగా నున్నది." అని బ్రిటిషు విమానమంత్రి చెప్పెను.

ఇటాలియను నావికులమాత్య

లండను, జూన్ 17:—

ఇటాలియను నావికాదళము జుర్మన్ అధ్యక్షతతో యుద్ధములో వ్యక్తమగుటవల్ల ఇటాలియను పౌరజనులకు నావికుల్ల ఏవిధంగు పట్టినవి. స్త్రీయాలోనున్న నావికులు స్త్రీవిలను అధికమగుట పాయిల నడిపిస్తూ పాత్యచేసిరి.

చిత్తూరు కలక్టరు

మదరాసు, జూన్ 18:—

రాపుసాహెబు ఆర్. సి. రత్నంగారు డిస్ట్రిక్టర్గారు చిత్తూరుజిల్లా కలక్టరుగ తాత్కాలికంగా నియమింపబడిరి.

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేకతీర్థ క్షేత్రములను దర్శనములను యోగములను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్ని, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీ భాషలలో మహాపండితులైనట్టిన్ని శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు రచించినారు. దళసరికాగితాలు. కాలికోబైండు. రు 6/- ముందే పంపి రైలుస్టేషన్ తెలుపువారికి ఖర్చులు భరించి పుస్తకమంపెదము. అన్ని పుస్తకాల షాపులలోను దొరకును. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.

Post Box No 630. :: Tele: 'OVERMATCH.'

ఈ రోజులలో మీ పాదరక్షలు యెక్కువకాలం పనిచేయాలి

ఇకనైనను మీరు యిప్పుడు తెరచు మీ పాదరక్షలను మార్చి యివ్వగలము. మీ జోళ్లు యెక్కువకాలం పనిచేయునట్లు కొన్ని సూచనలను తెలుపుట అవసరం అని భావిస్తున్నాము.

సూచనలు

- జోళ్లను విసిరివేసినట్లు వేసే దుమ్ము తుడిచి ప్రతిరోజు పాలిష్ చేయండి.
- జోళ్లు తొడుగునపుడేగాక వాకింగుకు ఉపయోగించండి. విడిచేటప్పుడు లేనును సరిగా విప్ప తీయండి.
- కొద్ది సరమ్మగులైనా త్వరలో బాగుచేయించండి. అట్టలు, మడిమలు సకాలంలో మార్చండి.

ఇండియాలో సుప్రసిద్ధ పాదరక్షలు బాటా **Bata**

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.